## డోర్ టు డోర్ తిరిగితే
# వైసిపిని ప్రజలు చెప్పులతో కొడతారు

- ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పై ప్రసన్న రెడ్డి వ్యాఖ్యలు గర్హనీయం
- మామిడి రైతులను ఆదుకోవడానికి కేజీకి రూ.4 ధర పెంచాం
- వైసీపీ 5 సంవత్సరాల పాలనలో జాబ్ క్యాలెండర్ ను తుంగలో తొక్కింది
- మెగా డీఎస్సీ అని వైసిపి నిరుద్యోగులను దగా చేసింది
- కందుకూరు నియోజకవర్గంనకు ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ. 20 కోట్లు విడుదల
- కరేడు రైతుల కు అన్ని విధాలా న్యాయం చేస్తాం
- వారి సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విన్నవిస్తా
- కరేడు రైతులతో భూములకు సంబంధించిన అన్ని విషయాలు ఇప్పటికే చర్చించా!
- మాలకొండ వద్ద త్వరలోఎమ్మెస్ ఎంఇ (మినిస్ట్రీ ఆఫ్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్) పార్క్
- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్, జూలై 9:**
కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రసన్న కుమార్ రెడ్డిని సభ్య సమాజం చీత్కరించుకుంటుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన తన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ, మహిళలను అగౌరవపరచడం వైసిపికి ఆనవాయితీగా మారిందన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలను అనిల్ కుమార్ యాదవ్ సమర్ధించడం సబబు కాదని, ఆయన ఈసందర్భంగా చెప్పారు. మహిళా మణులను కించపరచడం ఏ పాటి నీతో వైసిపి చెప్పాలన్నారు. సుపరిపాలనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. డిప్యూటీ సీఎం. పవన్ పవన్ కళ్యాణ్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా, అన్న క్యాంటీన్లుఏర్పాటు చేశారని., 16,300 కు పైచిలుకు డీఎస్సీ పోస్టులకై పరీక్షలు పటిష్టంగా నిర్వహించారన్నారు. పింఛన్లు పెంచడం.. దీపం 2. పథకం కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం.. తల్లికి వందనం... అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు 20,000 జమ చేయడం... వచ్చేనెల 15. నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయనుండటం వంటి కార్యక్రమాలతో తమ ప్రభుత్వం ప్రజారంజక పాలన అందిస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు.గత ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, ఇప్పుడు డోర్ టు డోర్ తిరుగుతామని చెప్పడం హాస్యాస్పదమని., డోర్ టు డోర్ తిరిగితే వైసీపీని ప్రజలు చెప్పులతో కొడతారని ఎమ్మెల్యే ఇంటూరి జోస్యం చెప్పారు. జగనన్న కాలనీలు జనావాసాలకు దూరంగా కట్టి., నిరుపయోగం చేశారని, చేయని పనులకు కూడా బిల్లుల్ని చేసుకుని తిన్నారని ఆయన వైసీపీని విమర్శించారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఒక ట్రాక్టర్ ఇసుక 5000 పలికిందని, తమ ప్రభుత్వం ఇప్పుడు కేవలం 1200 కి ఇసుకను అందిస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి గుర్తు చేశారు. ఇటీవలే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 175. మంది ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేశారని, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఆర్థిక సహాయం అందజేసే విషయాన్ని త్వరలో పరిశీలిస్తున్నారని,ఈ పథకాన్ని పి4 కింద అనుసంధానం చేసినట్లు ఎమ్మెల్యే ఇంటూరి తెలిపారు. రాష్ట్ర పాలన ఇప్పుడిప్పుడే గాడిలో పడుతుందన్నారు. నియోజకవర్గంలో బిపిసిఎల్ కంపెనీ 9000 కోట్ల పెట్టుబడితో రావూరు?? చేవూరు మధ్య నిర్మాణం కానున్నదని, దీనివల్ల10000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గ వివరించారు. కరేడు రైతులతోనూ, అక్కడున్న ఎస్సీ.. ఎస్టీ.. మత్స్యకారులతోనూ, తాను భూముల విషయం మాట్లాడనని చెప్పారు. అక్కడి రైతుల మనోభావాలను సీఎం దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందన్నారు. కరేడు రైతులకు న్యాయం చేయడం తమ కర్తవ్యం అని ఎమ్మెల్యే ఇంటూరి చెప్పారు.కరేడు రైతులు అపోహలకు పోవద్దని ఆయన ఈ సందర్భంగా హితవు పలికారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కందుకూరు మండల, వలేటివారి పాలెం, గుడ్లూరు, ఉలవపాడు, అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాదాల లక్ష్మీనరసింహం, జనిగర్ల నాగరాజు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ప్రకాశం

## అర్హత ఉండి జాబితాలో పేర్లు లేని రైతులు 13 లోపు
# రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలి
### వ్యవసాయాధికారి పి మధుబాబు






**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 9**
అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన అర్హుల జాబితా రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉందని రైతులు పరిశీలించి అర్హత ఉండి పేర్లు లేని రైతులు ఈ నెల 13 లోపు రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి. మధుబాబు తెలిపారు బుధవారం మండలం లోని రేగుల చెలక మరియు చెన్నపునాయునిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకంలో భాగంగా ఈ సంవత్సరం ఖరీఫ్ 2025 లో ప్రకాశం జిల్లాలో నోటిఫై పంటలుగా వరి, కంది, సజ్జ, ఎండు మిరప, నువ్వులు, పత్తి పంటలు ఎంపిక కాబడినవి అని తెలిపారు ప్రీమియం చెల్లించవలసిన రైతులు మీ సమీపంలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకుల వద్ద పంట సాగు పత్రం తీసుకోని దానితో పాటుగా ఆధార్ కార్డు,పట్టాదారు పాసు పుస్తకం,బ్యాంకు పాసు పుస్తకం జెరాక్స్, ఆధార్ లింక్ ఉన్న ఫోన్ నెంబర్ తీసుకొని సి ఎస్ సి సెంటర్ కి వెళ్లి ప్రీమియం చెల్లించాలని తెలిపారు,రసాయన ఎరువులు వాడకాని తగ్గించి సేంద్రియ ఎరువులు ఉపయోగించాలని,భూసారా పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు ఉపయోగించాలని, కౌలు రైతు కార్డుల వలన ప్రయోజనాల గురించి,పచ్చి రొట్ట విత్తనాలు సాగు చేయడం వలన ఉపయోగాలను గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి. శ్రీనివాసులు,గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం. వెంకటేశ్వర్లు, వి. చిరంజీవి మరియు ఆయా గ్రామాలలోని రైతులు పాల్గొన్నారు.

# అవినీతిలో రాష్ట్రంలో కందుకూరే నెంబర్ వన్

- ఎమ్మెల్యేకు తెలియకుండా కల్తీ ముందు తయారు చేస్తారా..?
- కరేడులో బలవంత భూసేకరణ ఆపాలి
- రేషన్ మాఫియాలో ఎమ్మెల్యేకు వాటా
- అక్రమ అరెస్టులతో డైవర్షన్ పాలిటిక్స్ చేసే ప్రయత్నం
- బాబు మోసపు వాగ్దానాలను ప్రజలు ఎండగట్టాలి
- ఎమ్మెల్యే ఇంటూరి పై నిప్పులు చిరిగిన బుర్రా
- కార్యకర్తలే పార్టీకి మూల స్తంభాలు
- కార్యకర్త అర్ధరాత్రి ఫోన్ చేసిన స్పందించేవాడే నిజమైన నాయకుడు
- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ముఖ్యమంత్రి జగనే
- విశ్వసనీయతతో పనిచేస్తే అధికారంలోకి వస్తాం
- జిల్లా వైకాపా పరిశీలకులు జంకె వెంకటరెడ్డి













**కందుకూరు పెన్ పవర్, జూలై 9**
అవినీతిలో రాష్ట్రంలోనే కందుకూరును నెంబర్ వన్ చేశారని మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు.కందుకూరు నియోజకవర్గం కూటమి ప్రభుత్వ పాలనలో మద్యం బెల్ట్ షాపులు కల్తీ మందుల తయారీకి కేంద్రంగా మారిందని, రేషన్ మాఫియా, ఇసుక దందాకు అడ్డాగా మారిందని ఆరోపించారు. బుధవారం పట్టణంలోని ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయిలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ కందుకూరు రేషన్ మాఫియాలో స్థానిక ఎమ్మెల్యేకు వాటా ఉందని నెలకు 28 లక్షల తీసుకుంటున్నారని, నియోజకవర్గంలో జరిగే ప్రతి పనికి కప్పం కట్టమని హుకుం జారీ చేస్తున్నారని విమర్శించారు. గుడ్లూరులో కల్తీ మందు తయారు చేస్తున్నారని ఎమ్మెల్యేకు తెలియకుండా ఎలా తయారు చేస్తారని ఎమ్మెల్యే కు కూడా వాటా ఉందని అన్నారు. ఈ కల్తీ ముందును నియోజకవర్గంలోని అన్ని బెల్ట్ షాపులకు సరఫరా చేస్తారని అన్నారు. మండలాలలో ఒకరిద్దరు అధికార పార్టీకి చెందిన నాయకులు రేషన్ బియ్యం చలాయిస్తూ ఎమ్మెల్యేకు నెలకు 28 లక్షల కమిషన్ ఇస్తున్నారని అన్నారు. కరేడు రైతులను వారి అభిప్రాయాలను గౌరవించకుండా బలవంతంగా భూములు సేకరణ చేయడం సమంజసం కాదని రైతుల అభీష్టానికి భిన్నంగా వ్యవహరించరాదని అన్నారు. కరేడు రైతుల భూమి పోరాటానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలిపారు.గత ప్రభుత్వంలో ఇండోసోల్ ప్రాజెక్టుకు చేవూరు ప్రాంతంలో భూములు కేటాయిస్తే ముడుపులు స్వీకరించిన కూటమి ప్రభుత్వం కరేడు ప్రాంతంలో వ్యవసాయ భూములను ఇండోసోల్ ప్రాజెక్టుకు కేటాయించి కరేడు ప్రాంత ప్రజలు, రైతులు మధ్య ఆందోళన నెలకొనే విధంగా వ్యవహరిస్తుందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రైతు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర రాక వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాక అల్లాడిపోతున్నారని తక్షణమే రైతు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. పొదిలిలో పొగాకు రైతుల కు అండగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోరాటం చేశారని అన్నారు. చంద్రబాబు నాయుడు 2024లో సూపర్ సిక్స్ ఇస్తానని హామీలు ఇచ్చి ప్రజలకు పంగనామాలు పెట్టాడని బాబు మోసపు మాటలు నమ్మిన ప్రజలు తీవ్ర ఆవేదనతో బాధపడుతున్నారని తెలిపారు. బాబు అబద్ధపు హామీలను ప్రజలకు వివరించి తెలియజేయుటకు బాబు మేనిఫెస్టో రీకాలింగ్ ప్రోగ్రామ్ అని పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు నియోజకవర్గ స్థాయి మీటింగు జరిపామని మండల,గ్రామ, ఇంటింటి మీటింగులు జరిపి బాబు అబద్ధపు హామీలను ఎండ కట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పాలనకు అధికారులు సహకరిస్తున్నారని కూటమి ప్రభుత్వం శాశ్వతంగా ఉంటుందని భ్రమలో బతుకుతున్నారని అవినీతి పరిపాలనకు అధికారులు సహకరిస్తే భవిష్యత్తులో తగిన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వైసీపీ నాయకులు,కార్యకర్తల మీద అక్రమ కేసులు బనాయించి పాలిటిక్స్ డైవర్ట్ చేసి బతకాలని కూటమి ప్రభుత్వం చూస్తుందని ఎల్లకాలం డైవర్ట్ పాలిటిక్స్ చెల్లవని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నెల్లూరు పార్లమెంటు పరిశీలకులు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలని అన్నారు. కార్యకర్త అర్ధరాత్రి ఫోన్ చేసిన స్పందించే వాడే నిజమైన నాయకుడు అని అన్నారు. ప్రజా ప్రతినిధులు అనుభవించే పవర్ కార్యకర్తలు ఇచ్చిందని అన్నారు. జగన్ అంటే ఒక నమ్మకం అని ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా పరిపాలన సాగించిన ఏకైక ముఖ్యమంత్రి అని అన్నారు. జగన్ మాట ఇస్తే మడిమ తిప్పకుండా ప్రతి సంక్షేమ పథకాన్ని పేదల ముంగిటకు చేర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని అన్నారు. 2014లో దురదృష్టవశాత్తు జగన్ ఓడిపోయారని 2019 జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి చేయలేని కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేస్తే ఆయన తనయుడు 10 అడుగుల ముందుకేసి పేద ప్రజలను ఆదుకున్నారని అన్నారు. కేసులకు భయపడాల్సిన అవసరం లేదని మన నాయకుడు జగనన్న 16 నెలలు జైల్లో అక్రమంగా ఉంచారని అయినా ఆయన భయపడలేదని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం చేస్తున అరాచక పరిపాలన ఎంతో కాలం సాగదని ఎవరు ఎన్ని అనుకున్న 2029లో ఎన్నికల జరిగిన, జెమిలి ఎన్నికలు వచ్చినా జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా అధికారం చేపడతారని కార్యకర్తల హర్షద్వానాల మధ్య ప్రకటించారు. కందుకూరు నియోజకవర్గంలో బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగే మండల, గ్రామ స్థాయి బాబు రీ కాల్స్ మేనిఫెస్టో కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు అభిమానులు,ప్రజలు అందరూ విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి వైసిపి నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా బాబు షూరిటి మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ను ఆవిష్కరించి అందలి విషయాలను విశదపరిచారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తోకల కొండయ్య, చీమల వెంకటరాజా, ఈదర రమేష్, షేక్ రఫీ, అప్పన బోయిన రాజేష్, అమ్మనబ్రోలు వెంగళరావు, బిల్లా రమణయ్య, అనుమాలు లక్ష్మీనరసింహ, ముప్పవరపు కిషోర్, గంగిరెడ్డి, పోతురాజు, పెన్నా కృష్ణయ్య, పులి రమేష్, చెరుకూరి బ్రహ్మయ్య, బ్రహ్మానందం, పాశం కొండయ్య, పువ్వాడి రమణయ్య, హరి కోటేశ్వరరావు, వల్లూరి కోటేశ్వరరావు, ధనుష్ కోటి, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర రెడ్డి, మనోహర్, దగ్గుమాటి కోటయ్య, మాచర్ల, చంద్రమౌళి, రవీంద్ర, సాదు మాధవరావు, రహీం, అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# 10వ తేదీన తాటిచెర్ల మోటు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

### *ఉదయం 8:30 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత*

### కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు



**కొమరోలు పెన్ పవర్ జూలై 9**

కొమరోలు మండలంలోని తాటిచెర్ల మోటు లో గల 33 /11 కేవీ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఈనెల 10వ తేదీ గురువారం ఉదయం 8 :30గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏం శ్రీనివాసులు తెలిపారు. మండలంలో అమలు జరుగుతున్న ఆర్ డి ఎస్ ఎస్ పథకం ద్వారా కొత్త లైన్ల ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా తాటిచెర్ల మోటు లోని విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఈ నెల 10వ తేదీ గురువారం కొత్త లైన్లు ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. అందువల్ల తాటిచెర్ల మోటు సబ్స్టేషన్ పరిధిలోని తాటిచెర్ల, నాగిరెడ్డిపల్లె ,హసనాపురం, ముత్తరాసుపల్లె ,దద్దవాడ, గుండ్రెడ్డిపల్లె ,నారాయణ పల్లె, గోవింద పల్లె, పొట్టి పల్లె ,కే అక్కపల్లి, వెంకటం పల్లి ,కంకర వానిపల్లె గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లుగా ఆయన తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ శ్రీనివాసులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించాలి



**బేస్తవారిపేట, పెన్ పవర్ జులై 9**

మండలంలోని పిటికయగుళ్ళ గ్రామ పంచాయతీ లో డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ డైలీ చేస్తున్నారా లేదని బేస్తవారిపేట ఎంపీడీవో ఏ రంగనాయకులు బుధవారం ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కి సంబంధించిన క్లాప్ మిత్ర లు ప్రతీ రోజు ఇంటింటికి వస్తున్నారా? లేదా అని అడిగి వివరాలు తెలుసుకున్నారుతెలుసుకున్నారు. తడి చెత్త పొడి చెత్త గురించి ప్రజలకి అవగాన కల్పించడం జరిగింది. ప్రతి రోజు ఇంటింటికి తిరిగి చెత్త సేకరించి షెడ్ కి తరలించి చెత్త నుండి వానపాముల తయారీ ద్వారా సంపద సృష్టించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలలో,పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నాయుడుపాలెంలో టీడీపీ డోర్ టు డోర్ కార్యక్రమం



**గుడ్లూరు, పెన్ పవర్, జులై 09:**

సుపరిపాలనలలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో మండలంలోని నాయుడుపాలెం గ్రామపంచాయతీ నందు డోర్ టు డోర్ కార్యక్రమం టీడీపీ మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథకాలను కరపత్రాల ద్వారా ఇంటింటికి వివరిస్తూ, వారి నుండి విలువైన సలహాలను స్వీకరిస్తూ పంచాయితీలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇంచార్జ్ లు ఉమ్మనేని సుబ్బారావు, చిత్తారి మల్లికార్జున, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మేకల మాల్యాద్రి, గ్రామ నాయకులు వీరంరాజు, మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు అందరూ కలిసి భారీ ర్యాలీ









**దొనకొండ జూలై 9 పెన్ పవర్**

మండల సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో భాగంగా కార్మికులు అందరూ కలిసి. దొనకొండ బస్టాండ్ సెంటర్ ఎన్టీఆర్ బొమ్మ దగ్గర నుండి ర్యాలీగా బస్టాండ్ నుండి దొనకొండ తహసిల్దార్ ఆఫీస్ వద్ద వరకు. కార్మికుల నినాదాలతో ర్యాలీ చేయడం జరిగింది. తాసిల్దారు ఆఫీస్ వద్ద నినాదాలు చేస్తూ ధర్నా చేయటం జరిగింది. అనంతరం దొనకొండ తాసిల్దార్ గారికి కార్మికులందరూ కలిసి డిమాండ్స్ కూడిన అర్జీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో దొనకొండ పంచాయతీ కార్మికులు, సివిల్స్ సప్లై ముఠా కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, వెలుగు వి. ఓ.ఏ. కార్మికులు, బిల్డింగ్ కార్మికులు, పోస్టల్ డిపార్ట్మెంట్ కార్మికులు, క్లాస్ మిత్రులు గ్రీన్ అంబాసిడర్స్ వ్యవసాయ కార్మికులు, ముఠా కార్మికులు, సంఘటిత అసంఘటిత కార్మికులు, కార్మికులు పాల్గొన్నారు.

**కార్మికుల డిమాండ్స్ :**

1. కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలి.
2. 29 కార్మిక చట్టాలు పునర్దించాలి.
3. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.
4. 8గంటల పని విధానాన్ని కొనసాగించాలి.
5. 10 గంటల పని విధానం అమలు చేయవద్దు.
6. అంగన్వాడి,ఆశ,మధ్యాహ్న, భోజనం, పంచాయతీ, క్లాసు మిత్రులకు, వెలుగు వి. ఓ. ఏ. లకు వేతనాలు పెంచాలి.
7. బిల్డింగ్ వర్కర్స్, ముఠా కార్మికులకు, ఆటోరంగం, స్ట్రీట్ వ్యాపారులకు సంక్షేమ బోర్డు లు నిర్మించి పథకాలు అమలు చేయాలి.
8. ఆటో, మోటార్స్ వెహికల్ చట్టం జీవో నెంబర్ 21 రద్దు చేయాలి.
9. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, టైం స్కేల్, ఆప్కాస్ ఉద్యోగులను పర్మిట్ చేయాలి.
10. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కరణ చేయటం ఆపాలి.
11. అధిక ధరలు తగ్గించాలి, నిత్యవసర సరుకులపై జీఎస్టీ రద్దు చేయాలి.

ఈ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్నిదొనకొండ మండల తాసిల్దార్ గారికి. కార్మికులందరూ కలిసి ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం సిఐటియు దొనకొండ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు దొనకొండ మండల అధ్యక్షులు కుందుర్తి చిన్న నరసింహులు, వ్యవసాయ సంఘం కార్యదర్శి కర్ణ హనుమయ్య, కొండా ఏసుదాసు, బందెల బాలకోటయ్య, గుడిమెట్ల ఆదాము, పొన్నబోయిన గురవయ్య, మల్లెల రమణారెడ్డి, గుడిమెట్ల వెంకటస్వామి, కోలా కిరణ్ కుమార్, మేళం సంతోష్, రామదుర్గం నర్సింహులు, కుందుర్తి కరుణ, ఓర్పు, రాణి, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ చెప్పే మాటలకు కేంద్ర ప్రభుత్వ విధానాలకు విరుద్ధం




**బేస్తవారిపేట, పెన్ పవర్ జూలై 9**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పే మాటలకు, ఆయన ప్రభుత్వ విధానాలకు పరస్పర విరుద్ధంగా ఉన్నాయని ఏపీ రైతు సంఘం గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి ధాకాల పుల్లయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం బేస్తవారిపేటలో వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు నిరుపేదలుగా, ధనికులు అత్యంత ధనికులుగా ఎదిగారని లెక్కలతో సహా వివరించారు. కార్పొరేట్ శక్తులకు పన్ను తగ్గించడమే కాక ప్రభుత్వ బ్యాంకులకు వారు బకాయి పడిన రూ. 16.61లక్షల కోట్లు ఒక్క కలం పోటుతో రద్దు చేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా రూ. 1.45 లక్షల కోట్లు నష్ట పోతుందని తెలిపారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను ప్రవేశ పెట్టడం వల్ల సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కులను కోల్పోతామని సీఐటీయూ జిల్లా నాయకులు తోట తిరుమల రావు విమర్శించారు. ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాల ద్వారా సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కాదని, చంద్రబాబు నాయుడు 10 గంటలకు పెంచారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గిద్దలూరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఊరుమార్పు జోషఫ్, ఏఐటీయూసీ నాయకుడు రాతం యోగయ్య, మండల సీఐటీయూ నాయకుడు జి. అబ్రహం, మండల ఏఐటీయూసీ నాయకురాలు ఎ. సరళాదేవి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి. జరీనా, పద్మ, పెయింటర్ యూనియన్ నాయకులు బి. రవి, అంగన్వాడీ కార్యకర్తలు భారతి, బాలేశ్వరమ్మ, ఆయాలు నాగమణి, ఈశ్వరమ్మ, ఏఐటీయూసీ నాయకుడు డి. ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికలోకానికి వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి-సిఐటియు

### *దేశవ్యాప్తి సమ్మెలో భాగంగా నిరసన ర్యాలీ*






**గిద్దలూరు పెన్ పవర్ జులై 9**

నిరసన ర్యాలీ తాహాశిల్దార్ కార్యాలయం నుండి కుమ్మరం కట్టా సెంటర్ పెద్ద బజార్ పొట్టి శ్రీరాములు విగ్రహము వైయస్సార్ సెంటర్ మీదుగా గిద్దలూరు తాహాశిల్దార్ కార్యాలయం వరకు సాగింది. ర్యాలీలో ముఖ్య అతిథిగా కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి బాలకోటయ్య పాల్గొని మాట్లాడుతూ కార్మిక చట్టాలను ,హక్కులను కాలరాసే కార్మిక కోడ్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయడం ఆయన వ్యతిరేకించారు. యాజమాన్యాలకు సంపద సృష్టించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని గంటలను 8 నుండి 10 గంటలకు పెంపుకు పూనుకున్నదని ఆయన విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం 26000/- ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న అంగన్వాడి, ఆశ,మిడ్ డే మీల్స్,ఐకెపి వివో ఏ,ఆర్ పి, స్కూల్ శానిటేషన్ కార్మికుల చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాన్ని సాగిస్తున్నారని వారిని కార్మికులుగా గుర్తించి కనీస వేతనం చట్టాన్ని అమలు చేయాలని, స్కీం వర్కర్లందరినీ రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లకు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకొని అందరికీ సంక్షేమ పథకాల హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికుల్ని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రెగ్యులర్ చేయాలన్నారు. స్వాతంత్ర కాలం నుండి జాతి సంపదగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల ను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేటర్లకు కట్టబెట్టే విధానం మానుకోవాలన్నారు. పెరిగిన నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలని కోరారు. కార్మికుల న్యాయమైన కోర్కెలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించకుంటే రాబోయే రోజులలో పెద్ద ఎత్తున సమ్మెలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు డి స్వర్ణ, మున్నా, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు జి విశ్రాంతమ్మ, ఎస్కే నూర్జహాన్, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ఎం మురళి, ముఠా కార్మిక సంఘం నాయకులు పి శ్రీను, వివో ఏ సంఘం నాయకులు నాగలక్ష్మి, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు నాయకురాలు ఏ కుమారి, ఎన్ లక్ష్మీదేవి, మెప్మా ఆర్పి యూనియన్ నాయకురాలు పి సాయి లక్ష్మి, డి రుతమ్మ, స్కూల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు మేరీ, ఎస్కే సమీరా, సిఐటియు నాయకులు బి నర్సింహులు బి పూర్ణ, టీ ఆవులయ్య గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉండవల్లిని కలిసిన రాయపాటి బద్దిపూడి



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 9**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ మరియు తాడికొండ మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి ని కందుకూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు నెల్లూరు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయాన్ని విజిట్ చేయడానికి వెళ్తుండగా కావలి టోల్ గేట్ దగ్గర మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట వలేటివారిపాలెం మండలం తెలుగు యువత అధ్యక్షుడు బద్దిపూడి శిఖామణి, కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లీ ప్రతాప్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఉచ్చులూరి సుబ్బారావు. కరేటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇమ్మడి కాశీనాథ్‌ను సన్మానించిన జనసేన మహిళలు



**మార్కాపురం ఆర్ సి ఇన్చార్జి జూలై 9**

ఈనెల 4 వ తేది మార్కాపురంలో జరిగిన రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటనను జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్నీ విజయవంతం చేయడంలో కీలకపాత్ర వహించిన నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ను కాపునాడు మార్కాపురం నియోజకవర్గ అధ్యక్షురాలు సిద్ధం కృష్ణవేణి ఆధ్వర్యంలో జనసేన మహిళలు ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరెన్నో మంచి కార్యక్రమాలు చేయాలని వారు ఆయనను కోరారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన విజయవంతంగా ముగిసింది అని సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపునాడు నియోజకవర్గ అధ్యక్షురాలు సిద్ధం కృష్ణవేణి తో పాటు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శామ్యూల్ జార్జి ఇనిస్టూట్ ఆఫ్ ఫార్మసీ డాక్టర్ యాపర్తి, సునీత , లాయర్ నంద్యాల. సుజాత, సిద్ధం లక్ష్మి, గీత నియోజకవర్గ జనసేన నాయకులు కంభం వెంకటరమణారావు,కాశీ రామ్ సింగ్, చాలులే.నరసింహులు, తర్లుపాడు జనసేన మండల అధ్యక్షులు చేతుల. శ్రీనివాసులు, గంజరపల్లి. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత

### సుఖీభవ-పియం కిసాన్ పథకం





**గిద్దలూరు పెన్ పవర్ జులై 9**

గిద్దలూరు మండలం పాములపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి సాయంగా ఉండుటకు అన్నదాత సుఖీభవ-పియం కిసాన్ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని. ఈ పథకంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.14000/- భారతదేశ ప్రభుత్వం రూ. 6000/- మొత్తం 20 వేల రూపాయలు 3 ధపాలలో నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని. ఈ పథకానికి సంబంధించి విధి విధానాలు ప్రకటించి,అర్హులైన రైతులను గుర్తించి వారితో ఈ కేవైసీ వేయించడం కూడా జరిగిందన్నారు. గిద్దలూరు మండలంలో ఇప్పటి వరకు 7750 మంది రైతులను గుర్తించడం జరిగిందన్నారు. వారి జాబితాను కూడా రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించడం జరిగిందన్నారు. ఇంకా అర్హులైన రైతులు ఎవరైనా మిగిలి ఉన్న ఎడల 13 జూలై 2025 వరకు అభ్యర్థనలు పెట్టుకోవచ్చని, అట్టివారు మీ గ్రామంలోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి మీ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్ ఇచ్చిన యెడల వారు ఆన్లైన్లో నమోదు చేస్తారని తెలియజేయడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలోని నువ్వు పంట క్షేత్ర పరిశీలన గమనించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పాముల వెంకటసుబ్బయ్య ,విస్తరణ అధికారి శ్రీకాంత్ రెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు కాసీం, సుభాని , రైతులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు

## - జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ









**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 08**

పొగాకు రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ పేర్కొన్నారు. బుధవారం జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ మద్దిపాడు మండలం, గార్లపాడు గ్రామంలో గల పొగాకు కొనుగోలు కేంద్రంను సందర్శించి, పొగాకు కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్, రైతులతో మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రానికి ఎన్ని క్వింటాళ్ల పొగాకు తెచ్చారు, షెడ్యులు ప్రకారం కొనుగోలు చేస్తున్నారా, కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు తెచ్చిన పొగాకు బేళ్ళ నిల్వలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, ఎంత స్టోరేజ్ చేయవచ్చు, కొనుగోలు అనంతరం రైతులకు నగదు చెల్లింపు ఎలా ఉంటుంది తదితర వివరాలతో పాటు పొగాకు కొనుగోలు విధానాన్ని గురించి మార్క్ ఫెడ్ అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 15 రోజుల నుండి గార్లపాడు లోని కొనుగోలు కేంద్రంలో హెచ్ డి బార్లీ పొగాను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుచున్నదన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 110 మంది పొగాకు రైతుల వద్ద నుండి 3 కోట్ల రూపాయల విలువ గల 360 మెట్రిక్ టన్నుల పొగాకును కొనుగోలు చేయడం జరిగిందన్నారు. సి ఎం యాప్ లో పొగాకు రైతులు తమ పేర్లను నమోదు చేసుకున్న తరువాత, నిర్దేశించిన షెడ్యుల్ ప్రకారం రైతుల వద్ద నుండి మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు ను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్ నెల వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, పొగాకు రైతులేవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం గ్రేడింగ్ చేసుకొని బేళ్ళ తీసుకువస్తే మార్క్ఫెడ్ వారు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. పొగాకు రైతులకు మేలు చేకూరేలా పొగాకు కొనుగోలు కు రాష్ట్ర ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మి ప్రసన్న, మార్క్ ఫెడ్ డిఎం హరికృష్ణ, మద్దిపాడు తహసిల్దార్ ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ ఓ సూపర్ వైజర్లకు శిక్షణ



**పుల్లల చెరువు పెన్ పవర్ జులై 9**

మండలంలోని బిఎల్ఓలు,సూపరవైజర్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం స్థానిక జడ్పి హై స్కూలులో బుధవారం జరిగింది. ఎర్రగొండపాలెం నియోజక వర్గ అధికారి ఎం.వి.సత్యనారాయణ, తహసిల్దార్ కె వెంకటేశ్వరరావు అధ్యక్షతన శిక్షణ జరిగింది.బి ఎల్ ఓ లు,సూపర్ వైజర్లతో ఓరియెంటెషన్ కార్యక్రమం నిర్వహించారు.ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా సూచనల మేరకు ఆర్ పి యాక్ట్ 1950 సెక్షన్లు,బూత్ లెవెల్ ఏజెంట్లు,బూత్ లెవెల్ ఆవేర్నెస్ గ్రూప్ ల గురించి బి ఎల్ ఓ యాప్ ల గురించి తెలియజేసారు.ఆన్లైన్ ద్వారా బూత్ లెవెల్ అధికారుల కు పరీక్షలు నిర్వహించారు.ప్రతి ఒక్క బి ఎల్ ఓ కు ట్రైనింగ్ కు సంబంధించి సర్టిఫికెట్ జారీ చేశారు.

# మా నిర్ణయాలు సరైనవే

## బెస్త సంఘం తహసిల్దార్ కు ఫిర్యాదు.

## బెస్త సంఘంలో తప్పిదాలు ఎవరియో తెలుసుకొనండి.





**పెన్ పవర్ కంభం జులై 9**

బెస్త సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతున్నప్పటికీ కొందరు ఉద్దేశపూర్వకంగా సంఘం లో గిట్టని వారు చేస్తున్న దుష్ప్రచారంపై బుధవారం కంభం బెస్త సంఘానికి చెందిన బొందలపాటి రమణ ఆధ్వర్యంలో తహసిల్దార్ కిరణ్ కు మెమోరాండం సమర్పించారు. కాగా కమ్యూనిటీ హాలు వివాదం కాస్త రెండు వర్గాల మధ్య చీలిక దశగా తెచ్చింది .అయితే వినతి పత్రంలో సంఘం సభ్యుల తరపున అర్జీ సమర్పించడం జరిగిందని రమణ విలేకరులకు తెలియజేశారు. ఎవరిది తప్పు ఎవరిది న్యాయము విచారించి న్యాయం చేయాలని వినతిపత్రంలో సమర్పించడం జరిగింది. రెండు వర్గాలుగా చీలిన ఒకే సంఘం వారు ఫిర్యాదులు చేసుకొనడం జరుగుతుంది.

# ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలి

## మండల వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి






**పొదిలి, పెన్ పవర్, జూలై 9**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగపరచుకోవాలని మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు బుధవారం నాడు మండలంలోని ఏలూరు, సల్లూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో రైతులతో సమావేశం జరిపి, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు అలాగే రైతులు సాగు చేస్తున్న పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి ఆయన రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించిన వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి వాటిని ఉపయోగించుకునే విధానాల గురించి కూడా తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎన్ కోటిరెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల అమలుకై సార్వత్రిక సమ్మె





**పొన్నలూరు, పెన్ పవర్ జూలై 9**

దేశవ్యాప్త ప్రజా ,కార్మిక సంఘాల ఐక్యవేదిక భాగంగా బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద సార్వత్రిక సమ్మె నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కార్మిక కోడ్ లు రద్దు చేయవద్దని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులను గుర్తించాలని, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, ఉపాధి హామీ రోజు కూలి 600 ఇవ్వాలని, ఇ ఎస్ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ పుల్లారావుకు వినతి పత్రం కార్మికులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సిహెచ్ వినోద్, అంగనవాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు వై సత్యవతి, సెక్టార్ నాయకులు మధురవాణి, పోలమ్మ, ఎం బి టి వాణి, మీ మల్లేశ్వరి, రామలక్ష్మి, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు అమ్మాజీ, అవంతి ,నాగలక్ష్మి శ్యామల సిఐటియు మండల నాయకులు సుబ్బయ్య అంగన్వాడి ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో మండల విస్తృత సమావేశం

**పొన్నలూరు పెన్ పవర్ జులై 9**

స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు అధ్యక్షతన మండల విశ్రుత సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ప్రతి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలలో గ్రామంలోని ప్రజలకు అందుతున్నాయా లేదా ఆరా తీసి, ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, మై టిడిపి యాప్ లో నమోదు చేసి, పరిష్కారం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా సందర్భంగా ప్రభుత్వం పనితీరులు ప్రజల్లోకి తీసుకొని వెళ్లడానికి తెలుగుదేశం పార్టీ ఇంటింటా కార్యక్రమాన్ని స్వీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మోరు బోయిన మాల్యాద్రి, ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర మండల నాయకులు కంటు గోపి, ఎర్ర నరేంద్ర, మండవ మురళి, మన్నేం మల్లికార్జున, కూనం మాధవరెడ్డి,అనుమోలు సుధాకర్, కాటూరి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.





# మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులు కంపెనీ ప్రతినిధుల నుండి అగ్రిమెంట్ కాగితాలు పొందండి

**బేస్తవారిపేట, పెన్ పవర్ జూలై 9**

మండలంలోని పిటికాయగుల్ల మరియు కొత్తపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మొక్కజొన్న పైరును విత్తన ఉత్పత్తి కొరకు సాగు చేసే రైతులు విత్తనాత్పత్తి కంపెనీ ప్రతినిధుల నుండి అగ్రిమెంట్ తీసుకున్న తర్వాతనే సాగు చేయాలని తెలియజేసినారు. అలాగే ఎరువుల దుకాణాల నందు విత్తనములు ఎరువులు పురుగు మందులు మొదలైనవి ఏవి కొనుగోలు చేసిన దుకాణ యజమానుల నుండి అడిగి రసీదులు పొందవలెనని అలా తీసుకున్న రసీదులను మరియు కాళీ ప్యాకెట్లను భద్రంగా ఉంచుకోవాలని తెలియజేసినారు.ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద మన ప్రకాశం జిల్లా కు వరి కంది ఎండుమిరప,మినుము సజ్జ పైర్లు ఎంపిక కావడం జరిగిందని కావున పై పైర్లు వేసిన రైతులందరూ మీసేవ కేంద్రాల నందు క్రాఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి పీఎం ఎఫ్బి వై పథకంలో నమోదు చేయించుకోవాలని తెలియజేసినారు.ఉద్యానవన విస్తరణ అధికారి చిన్న శేషగిరి మాట్లాడుతూ సన్న చిన్న కారు రైతులకు డ్రిప్ ఇరిగేషన్ 90% రాయితీపై సరఫరా చేస్తున్నారని పదేకరాలు పొలం కలిగిన పెద్ద రైతులకు కూడా 90 శాతం రాయితీ వర్తిస్తుందని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీక్, ఉద్యానవన విస్తరణాధికారి చిన్న శేషగిరి, ఆర్ ఎస్ కె సిబ్బంది కర్నాటి కొండారెడ్డి, సత్యనారాయణ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



# అదృశ్యమైన బాలుడి ఆచూకీ..

## పోలీసులకు సవాల్ గా మారింది -బాలుడి ఆచూకీ కోసం విస్తృత ప్రయత్నాలు.

## రంగం లోకి దిగిన డాగ్ స్క్వాడ్ అయినా ఫలితం లేదు -ఎవరి పని బాలుడు ఏమైపోయాడు.









**పెన్ పవర్, కంభం జులై 9**

అంగన్వాడి కేంద్రానికి వెళ్లి బాలుడు అదృశ్యమైన సంఘటన సంచలనంగా మారింది .ఆ చిన్నారి బాలుడుతో ఎవరికి అవసరం ఎవరి పని నేటికీ అంత చిక్కని వైనం. కంభం మండలం లింగోజిపల్లె గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి వెళ్లి వచ్చే క్రమంలో అదృశ్యమైన బాలుడు లక్షిత్3 సంవత్సరాల బాలుడు ఘటనపై పోలీసులు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. డ్రోన్ సహాయంతో పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించడమే కాక పోలీసు జాగిలాలు రావడం జరిగింది. గాలింపు చర్యలో భాగంగా గ్రామానికి చివర ప్రాంతంలో ఆ బాలుడి చెప్పులు సహాయముతో డాగ్ స్క్వాడ్ వెతికిన ఫలితం లేకపోయింది. దీంతో గత రాత్రి నుండి గ్రామంలో అసలు ఏం జరిగిందన్న దానిపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. బాలుని తల్లి సురేఖ రోదనల తో ఆ ప్రాంతంలో కంటతడి పెట్టిస్తున్నాయి. డీఎస్పీ నాగరాజు సిఐ మల్లికార్జున ఎస్సై నరసింహారావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. పోలీసు బృందాలతో బాలుడు కోసం జల్లెడ పడుతున్నారు. చిన్నారి తప్పిపోయాడా లేదా ఎవరైనా కిడ్నాప్ చేశారా అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



బుధవారం సాయంత్రం నాటికి బాలుడి ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే అదే రోజు బాలుడు అదృశ్యమైన సమయంలో గ్రామానికి పాత సామాన్లు ఏరుకునే వారు కొంతమంది వచ్చినట్లుగా గ్రామస్తులు బహిరంగంగానే చెబుతున్నారు. ఎవరు వారు అనే కోణంతో పోలీసులు సైతం ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా పోలీస్ జాగిలం రాకతో ఆ ప్రాంతమంతా జనంతో కిక్కిరిసిపోయింది బాలుడి ఆచూకీ ఎప్పటికీ తెలుస్తుందోనని గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు.

## రైతు విద్యుత్ షాక్‌కు బలి



**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 9**

పుల్లల చెరువు మండలం కొండారెడ్డి కోస్టాలు గ్రామానికి చెందిన మునగాల శేషిరెడ్డి (65) అనే రైతు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. చౌటపాచర్ల గ్రామ సమీపంలోని పొలాల్లో ట్రాన్స్‌ఫారమ్ వద్ద తీగలు తగిలిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుని భార్య మునగాల సీతారావమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పుల్లల చెరువు ఎస్ఐ ఎల్. సంపత్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్‌ను కలసిన విజయలక్ష్మి



**పొదిలి, పెన్ పవర్, జూలై 9**

రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి కలిశారు బుధవారం నాడు విజయవాడలో నూతన అధ్యక్షులుగా రాష్ట్ర కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా మాధవ్ ను ఆమె కలసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు మాధవ్ నాయకత్వంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ మరింత అభివృద్ధి చెందగలదనే ఆశాభావాన్ని విజయలక్ష్మి వ్యక్తం చేశారు.

## మానవత స్వచ్ఛంద సంస్థకు ఆవుల కృష్ణారెడ్డి 50 వేల ఆర్థిక విరాళం



**పొదిలి, పెన్ పవర్, జూలై 9**

పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు ఏపీ ఆర్ గ్రూప్స్ అధినేత ఆవుల కృష్ణారెడ్డి భారీ విరాళాన్ని ప్రకటించారు ఆయన తమ సంస్థ తరపున 50 వేల రూపాయల విరాళాన్ని ప్రకటించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు సమాజ అభివృద్ధి కోసం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల ఆకర్షితులమై ఈ మేరకు ఆర్థిక సాయం అందిస్తున్నామని కృష్ణారెడ్డి చెప్పారు తమ సంస్థ కు 50 వేల విరాళం అందించినందుకు ఏపీ ఆర్ గ్రూప్స్ సభ్యులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కమిటీ తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పొదిలిలో నిర్వాసితులకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తాం

**మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి**

**పొదిలి, పెన్ పవర్, జూలై 9**

పొదిలిలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు త్వరలో అవసరమైన ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చెప్పారు పొదిలి పట్టణ శివారులోని బాప్టిస్ట్ పాలెం వద్ద గల ముస్లిం బోర్డు కు చెందిన భూములలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను మంగళవారం నాడు అధికారులు తొలగింప చేశారు బుధవారం నాడు ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు అలాగే అక్కడ ఇండ్లను కోల్పోయిన వారితో మాట్లాడుతూ త్వరలో వారికి ఇళ్ల స్థలాలు కేటాయించడం జరుగుతుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి వెంట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు కూడా ఉన్నారు.



# మెగా పేరెంట్స్ సమావేశాలను జయప్రదం చేయండి

## విద్యాసంస్థల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి సూచనలు సలహాలు ఇవ్వండి









**కొమరోలు పెన్ పవర్ జూలై 9**

తమ విద్యా సంస్థలలో ఈనెల 10వ తేదీ గురువారం నిర్వహించనున్న మెగా పేరెంట్స్ సమావేశాలలో పాల్గొని సమావేశాలను జయప్రదం చేయాలని కొమరోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సద్గుణ రావు, ప్రభుత్వం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు, అల్లినగరం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజ, రాజుపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ రోజ్ సులోచన విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10వ తేదీన అన్ని విద్యాసంస్థలలో మెగా పేరెంట్స్ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు ఈనెల 10వ తేదీన కొమరోలు మండలంలోని కళాశాలలలో, పాఠశాలల్లో మెగా పేరెంట్స్ సమావేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9 గంటల నుంచి మెగా పేరెంట్స్ సమావేశాల కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని ,ఆ సమావేశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ఆయా గ్రామాల లోని పెద్దలు ప్రజాప్రతినిధులను విద్యావేత్తలను ఆహ్వానించనున్నట్లుగా వారు తెలిపారు ,ఆ సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నామని వారు పేర్కొన్నారు కావున విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై విద్యాభివృద్ధికి విద్యాసంస్థల అభివృద్ధికి తమ అమూల్యమైన సలహాలు ఇచ్చి మెగా పేరెంట్స్ సమావేశాలను విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ సద్గుణ రావు , ప్రభుత్వం హై స్కూల్ హెచ్ఎం శివ నాగేశ్వరరావు, అల్లినగరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ రోజ్ సులోచన విజ్ఞప్తి చేశారు.

## పంచాయతీల పురోగతి సూచిక వెర్షన్ 2.0 పై శిక్షణా కార్యక్రమం

### పంచాయితీ పురోగతికి అందరూ చర్యలు తీసుకోవాలి -డి ఎల్ పి ఓ శ్రీనివాసులు రెడ్డి





**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 9**

గ్రామీణా అభివృద్ధికి పంచాయతీలు కేంద్ర బిందువుగా నిలుస్తాయని, పంచాయతీ పురోగతి సాధించుటకు చర్యలు తీసుకోవాలని డి ఎల్ పి ఓ మరియు డి ఎల్ డి ఓ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయితీ పురోగతి సూచిక 2.0 పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు శిక్షణా కార్యక్రమములో గౌరవ డి ఎల్ పి ఓ %ఇ% డి ఎల్ డి ఓ (సి ఎస్ పురం మండల స్పెషల్ ఆఫీసర్) శ్రీనివాసులు రెడ్డి, ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ ప్రతి పంచాయతీ స్థాయిలో ప్రగతి సూచికను గుణాంకాల రూపంలో రూపొందించుకోవడం ద్వారా స్థానిక అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను అమలు చేయవచ్చని అన్నారు 17 శాఖలకు సంబంధించిన 2.0 వెర్షన్ డేటా నమోదు చేయుటకు శాఖల వారీగా కేటాయించారని ఆయా శాఖల సంబంధించిన వెరిఫికేషన్ చేయుటకు మండల అధికారులను నియమించడం జరిగిందని అన్నారు గ్రామపంచాయతీలో ఆరోగ్య పథకం ఆరోగ్య భీమా కు సంబంధించిన మొత్తం కుటుంబాల సంఖ్య ను వెల్ఫేర్ అసిస్టెంట్ లేదా ఏఎన్ఎం వద్ద ఉన్న డేటా ప్రకారం నమోదు చేయాలని అలాగే గ్రామ పంచాయతీలలో అంబులెన్స్ సేవ అందుబాటులో ఉందో లేదో చూడాలని అత్యవసర పరిస్థితిలో ప్రజలకు వైద్య సాయం అందించుటకు అంబులెన్స్ చాల అవసరమని సకాలంలో వైద్యం పొందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు గ్రామపంచాయతీ పరిధిలోని 6 నుండి 59 నెలల వయసు గల మొత్తం పిల్లల సంఖ్యను 2024 సంవత్సరం మార్చి 31 నాటికి సంబంధించిన వివరాలు నమోదు చేయాలని, గ్రామీణ పంచాయతీలలో ప్రజా పంపిణీ పథకం కింద అర్హత కలిగిన కుటుంబ సంఖ్య, ప్రాధాన్యత గృహాలు, అంత్యోదయ అన్న యోజన రేషన్ కార్డులు మొత్తం నమోదు చేయాలని, రేషన్ షాపులో నమోదు కాబడిన రిజిస్టర్ ప్రకారం డేటా నమోదు చేయాలని, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద ప్రజల కోసం ఆహార భద్రత ను రాజ్యాంగంలో కల్పించారని అన్నారు పాఠశాలలో విద్యార్థులకు పరిశు భ్రత దానివల్ల కలిగే లాభాలను అవగాహన కల్పించాలని, ఫీల్డ్ లెవెల్ లో పని చేస్తున్న గ్రామ సచివాలయ సిబ్బంది తమ యొక్క శాఖలకు చెందిన 164 డేటా పాయింట్ ఖచ్చిత మైన వివరాలను తగు ఫార్మాట్ ప్రకారం పంచాయతీ కార్యదర్శి వారికి అందజేయాలని సూచించారు పల్లె ప్రగతికి ప్రతి అధికారి కృషి చేయాలని ప్రభుత్వాల లక్ష్యాలను చేరుకోవడానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు పేదరికం లేని మరియు జీవనోపాధుల కలిగిన పంచాయతీ, ఆరోగ్యకరమైన గ్రామపంచాయతీ, బాలిక స్నేహపూర్వక , నీరుసమృద్ధి , పచ్చదనం పరిశుభ్రత , స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు, సామాజిక న్యాయం సామాజిక భద్రత, సుపరిపాలన, మహిళా స్వేచ్ఛ తదితరు అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్లు, ఏపీవో శ్రీనివాస్ నాయక్, విద్యాశాఖ అధికారులు, రాజాల కొండారెడ్డి, జై ప్రసాద్ రావు వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు హక్కులను కాల రాయవద్దు

### కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి మారాలి.

### రాష్ట్ర కూటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.

### సిఐటియు నాయకులు ఆవులయ్య



**కొమరోలు పెన్ పవర్ జూలై 9.**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంఘాల హక్కులను కాలరాస్తున్నాయని సిఐటియు పశ్చిమ ప్రకాశం కార్యదర్శి ఆవులయ్య విమర్శించారు. కార్మిక ఉద్యోగ సంఘాలు దేశవ్యాప్తంగా ఇచ్చిన సమ్మె పిలుపుమేరకు బుధవారం కొమరోలు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితర కార్మిక సంఘాలు ర్యాలీ ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేతన వద్ద నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సిఐటి అనుబంధ సంస్థలు చెందిన కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు .ఆ సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయ కూడలిలో ధర్నా నిర్వహించారు. ఆ కార్యక్రమంలో పశ్చిమ ప్రకాశం సిఐటియు కార్యదర్శి ఆవులయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను నీరుగారుస్తున్నదని విమర్శించారు. కార్మికుల హక్కుల పరిరక్షణకై 19 చట్టాలు అమలులో ఉండగా వాటిని కేంద్ర ప్రభుత్వం నాలుగు చట్టాలుగా కుదించటం కార్మికుల హక్కులను కాలరాయడమేనని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో కూటమినేతలు కార్మిక హక్కులను పరిరక్షిస్తామని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామంటూ వాగ్దానాలు చేశారని అంతేకాక రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికలు ముందు చేపట్టిన యువ గళం పాదయాత్రలో కార్మికుల పరిరక్షణకు ఎన్నో హామీలు ఇచ్చారని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయినప్పటికీ ఇప్పటివరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదని అంతేకాక రోజుకు ఎనిమిది గంటలుగా ఉన్న కాచేయలేదని పని మయాన్ని 10 గంటలకు పెంచుతూ శాసనసభలో చట్టం చేయడం కార్మికులకు తీరని అన్యాయం చేయటమేనని ఆయన విమర్శించారు అందువల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తాము తీసుకున్న అనాలోచిత కార్మిక వ్యతిరేక కార్యక్రమాలను ఉపసంహరించుకొని కార్మికులకు తగిన విధంగా న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఆ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆవులయ్య, సింగరయ్య ,సిపిఎం నాయకురాలు పోసాని అంజమ్మ ,రామయ్య తోపాటు పలువురు సిఐటియు అనుబంధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మికులు ర్యాలీ






**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 9**

కార్మికులు ఐక్యంగా పోరాటాలు చేస్తేనే హక్కులు సాధించుకోగలమని సిఐటియు సీనియర్ నాయకులు సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయు ఆధ్వర్యంలో లో మండలం లోని కార్మికులు బుధవారం సమ్మె చేపట్టారు. ఈ సార్వత్రిక సమ్మెలో భాగంగ సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక శివాలయం వద్ద నుంచి శివాలయం వీధి, పామూరు రోడ్డు మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్మించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కాలరాత్తున్నారన్నారు. కార్మికులు జోలికి వస్తే ఎంతటి నాయకుడికైనా పుట్టగతులు ఉండవన్నారు. సిఐటియు మండల కార్యదర్శి సీహెచ్ రఫియా మాట్లాడుతూ అంగన్వాడి హెల్పర్లు 7వేల జీతంతో కుటుంబాన్ని పోషించుకోవడం సాధ్యమా అని ప్రశ్నించారు. అంగన్వాడీల పట్ల చిన్నచూపు తగదన్నారు. కార్మికులకు అన్యాయం చేసిన ఏ ప్రభుత్వాలు నిలబడలేదని దీనిని గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి జే రత్నం, యేసు రత్నం, వీఆర్ఏల సంఘం నాయకులు ఇండ్ల రామలింగయ్య, షేక్ నాగూర్ వలి షేక్ కాజా రసూల్, అంగన్వాడీ కార్యకర్తలు అనురాధ, పెద్దక్క, వెంకట లక్ష్మమ్మ, కల్పన, మాధవి, శైలజ, మెహరూన్, నాగమణి, ఆశ వర్కర్లు, అంగన్వాడీ హెల్పర్లు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పాల్గొన్నారు.

## అంకభూపాలపురంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం

**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 9**

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని అంక భూపాలపురం తేదేపా పార్టీ నాయకులు తెలిపారు. బుధవారం అంక భూపాలపురం గ్రామంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ఆదేశాల మేరకు సుపరిపాలన లో మొదటి అడుగు కార్యక్రమం చేయటం చేపట్టారు . ప్రతి ఇంటికి తిరిగి సుపరిపాలన గురించి ప్రజలకు వివరించి ప్లకార్డులు పంచారు . ఈ కార్యక్రమంలో ప్రగడ.తిరిపాలు (చంద్రబాబు.) ప్రగడ మోహన్ కుమార్ గ్రామ పార్టీ అధ్యక్షులు, పంది లక్ష్మీనారాయణ, బక్కమంతుల మాల్యాద్రి , ప్రగడ చిన్న నారాయణ, మంగి సురేష్, మంగి లాజర్, బత్తుల సైదులు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగాలి

**విద్యార్థులకు ఇంటర్మీడియట్ కోర్సు ఎంతో కీలకమైనది -చెడు మార్గంలో పయనించి తల్లిదండ్రుల ఆశలను అడిఆశలు చేయవద్దు.**
**అధ్యాపకులు కూడా విద్యార్థులకు విద్య తో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, మంచి చెడులను వివరిస్తూ అవగాహన కల్పించాలి.**
**కొమరోలు లోని శ్రీ ప్రగతి జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ ఫెస్టివల్ కార్యక్రమంలో గిద్దలూరు రూరల్ సీఐ జి రామకోటయ్య ఉద్బోద.**







**కొమరోలు పెన్ పవర్ జూలై 9.**

విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ కోర్సులు గిద్దలూరు రూరల్ సిఐ జె.రామకోటయ్య పేర్కొన్నారు. కొమరోలు లోని శ్రీ ప్రగతి జూనియర్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి ఆ కళాశాల డైరెక్టర్ సందీప్ రెడ్డి అధ్యక్షత వహించగా, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య కొమరోలు ఎస్సై నాగరాజు నరేష్ రెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఇన్చార్జి ఎస్వీ కృష్ణారెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .ఆ సందర్భంగా సిఐ రామకోట మాట్లాడుతూ, విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తు వైపు దృష్టిసారించి గొప్ప విద్యావంతులై, ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందేందుకు ముందు సాగాలన్నారు .అంతే తప్ప ప్రేమలు, ఆకర్షణలు, వ్యామోహాలు, అంటూ క్షిణిక ఆవేశాలకు అంటూ బాలికలు చెడు మార్గంలో పయనించి చిన్న వయసులోనే తమ జీవితాలను చేజేతులారా నాశనం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు. అధ్యాపకులు కూడా విద్యార్థులకు విద్య తో పాటు క్రమశిక్షణ ,నైతిక విలువలు, మంచి చెడుల మధ్య గల భేదాలను వివరిస్తూ వారిని చక్కని మార్గంలో నడిపించాలని అన్నారు. అంతేకాక విద్యార్థుల ప్రవర్తన పట్ల అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు దృష్టి సారిస్తూ ఉండాలన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టారని కోరారు. అదే కార్యక్రమంలో జిల్లా ఎస్ పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, గురించి వివరించి విద్యార్థులకు అధ్యాపకులకు అవగాహన కల్పించారు .ఆ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సందీప్ రెడ్డి ,ఎస్సై నాగరాజు ,నరేష్ రెడ్డి పాఠశాల ఇన్చార్జి ఎస్వీ కృష్ణారెడ్డి తదితరులు ఉపన్యసించారు. ఆ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు సిఐ,ఎస్ఐ తదితరులకు ఘన సన్మానం చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# 30 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు




**గుడ్లూరు, పెన్ పవర్, జులై 09**

మండల కేంద్రమైన గుడ్లూరులో ఉన్న మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు 30 మంది గర్భవతులకు స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎల్.సాయిప్రియాంక బుధవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమం పీ.ఎం.ఎస్.ఎం.ఏ లో భాగంగా మొత్తం 30 మంది గర్భవతులను వైద్యాధికారి సాయిప్రియాంక పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగినది. అనంతరం గర్భవతులు అందరిని సమావేశ మందిరంలో సమావేశ పరచి వారికి ఆరోగ్య విద్యను బోధించారు. పోషకాహార అవశ్యకతను గూర్చి మరియు ఐఎఫ్ఏ ఐరన్ మాత్రలు తీసుకోవడం, హాస్పిటల్ నందు ప్రతీ నెలా పరీక్షలు చేయించుకోవడం , వ్యక్తీ గత సుభ్రతలు పాటించడం, వ్యాధినిరోధక టీకాలు వైద్య సిబ్బంది ద్వారా తీసుకోవడం, కాన్పులు ఆసుపత్రుల లోనే జరగాలని వారికి ఆరోగ్య విద్యను బోధించారు. తదనంతరం వారికి మజ్జిగ పంపిణీ చేసి, అరటిపండ్లు, సున్నిఉండలు అందించారు. ఈ కార్యక్రమంలో సీ.హెచ్.ఓ సుబ్బారావు, పీ.హెచ్.ఎన్ వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం లు, ఎం.ఎల్.హెచ్.పీ లు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ




**పొన్నలూరు పెన్ పవర్ జూలై 9**

భారత ఎన్నికల సంఘం ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బూతులు ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. బ్యాచ్ కి 44 మంది చొప్పున బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పుల్లారావు, బూతు లెవెల్ ఆఫీసర్లు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# కోలభీముని పాడు, జమ్మనపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది




**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జులై 9**

మండలంలోని కోలభీముని పాడు, జమ్మనపల్లి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయ అధికారిని బుజ్జి బాయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా బుజ్జి భాయ్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి గ్రీవెన్స్ ఇచ్చేందుకు ఈనెల 13వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా రైతులు సాగు చేసేటువంటి పంటల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చర్చించడం జరిగింది. వ్యవసాయపరంగా ఎటువంటి సందేహాలు ఉన్న గ్రామాలలో ఉన్నటువంటి రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. పచ్చి రొట్టె ఎరువులు అనగా జనుము, జిలుగలు, పిల్లి పెసర వంటివి సాగు చేయడం వలన నేల సారానికి ,స్వభావానికి ,పంట దిగుబడికి ఎంతో మేలు చేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్ కి సంబంధించి రైతులు వేసినటువంటి పంటను బట్టి సంబంధిత పత్రాలతో సిఎస్సి కేంద్రాలలో పంటల బీమా పథకం కింద పేరు నమోదు చేయించుకోవాలని అని రైతు సోదరులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని బుజ్జి బాయ్ , గ్రామ సర్పంచులు, వి ఏ ఏ గణేష్ ,సాగర్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కార్మికులను వీధిపాలు చేసే వ్యతిరేక విధానాలను కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు విడనాడాలి

**గుడ్లూరు ర్యాలీలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జీ.వెంకటేశ్వర్లు డిమాండ్.**

**తహశీల్దార్ కు వినతిపత్రం అందజేత.**





**గుడ్లూరు, పెన్ పవర్, జూలై 09**

కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు జూలై 9న ఇచ్చిన పిలుపు మేరకు, మండల కేంద్రమైన గుడ్లూరులో సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం సమ్మె సంపూర్ణంగా జరిగినది. మండల పరిధిలో ఉన్న 60 అంగన్వాడి కేంద్రాలను మూసివేసి సంపూర్ణంగా అంగన్వాడీ సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. ఆశా కార్యకర్తలు కూడా సమ్మెకు సహకరించారు. వీఆర్ఏలు, యునైటెడ్ ఎలక్ట్రికల్ యూనియన్, భవన నిర్మాణ కార్మికులు, ఐద్వా ఈ సమ్మెలో పాల్గొన్నాయని జీ.వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో భారీ స్థాయిలో సమీకరించిన కార్మికులతో మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్మికుల సమస్యలపై తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం నుండి, బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బాగా సహకరించగా, ఆశాలు, అంగన్వాడీలు, వీఆర్ఏలు, ఐద్వా, యునైటెడ్ ఎలక్ట్రికల్ యూనియన్, భవన నిర్మాణ కార్మికులు ఈ ర్యాలీకి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జీ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చట్టాలు చేస్తూ, కార్మికులను వీధులపాలు చేస్తున్నాయని, ప్రభుత్వ చర్యను దుయ్యబట్టారు. అంతేకాకుండా నాలుగు లేబర్ కోర్టులు రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఎఫ్ ఆర్ ఎస్ యాప్ రద్దు చేయాలని, అన్ని యాప్లను రద్దుచేసి ఒకే యాప్ కింద తీసుకురావాలని, మినీలను మెయిల్ చేస్తూ జీవో విడుదల చేయాలని, సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు ఆశాలకు వర్తింపజేయాలని. హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, ఆశాల ఒప్పంద జీవో విడుదల చేసి అమలు చేయాలని, వీఆర్ఏలకు ప్రమోషన్ ఇవ్వాలని, ఆటో కార్మికులకు ఫిట్నెస్ సర్టిఫికెట్లు, ఊర్లోనే ఇవ్వాలని, స్మార్ట్ మీటర్లు రద్దుచేసి, పాత మీటర్ల విధానాన్ని కొనసాగించాలని, సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కే పద్మజ, కొట్టే వెంకయ్య, గుడ్లూరు మండలం మూడు సెక్టార్ల లీడర్లు, పత్రే తిరుపతమ్మ, పాటి కృష్ణకుమారి, గుడ్లూరు 1 లీడర్లు ఎన్.నిర్మల, పి.మాంచాలి, వి.దేవి, గుడ్లూరు 2 లీడర్లు అమరా గీత, సుమతి, ఝాన్సీ, భారతి, తెట్టు లీడర్లు, పద్మశ్రీ, రమాదేవి, ఈశ్వరమ్మ, గుడ్లూరు వన్ లీడర్లు, కే.రమాదేవి, ధనలక్ష్మి, డీ.రమాదేవి, సుధారాణి, డి.శివలీల, హెల్పర్లు, ప్రభావతి, సుశీల, అశోక, రాణి రేష్మ, వసంత, దయమ్మ, మరియమ్మ, మమత, ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు, ఎం.లావణ్య, సుంకర విజయలక్ష్మి, పొట్లూరు అనూష, మల్లేశ్వరి, రైతు సంఘం అధ్యక్షులు, దామా కృష్ణయ్య, డివైఎఫ్ఐ కార్యదర్శి గుత్తి మల్లికార్జున, యునైటెడ్ ఎలక్ట్రికల్ యూనియన్ డివిజన్ కార్యదర్శి దండే రవికుమార్, ఆటో వర్కర్స్ యూనియన్, కొట్టే పుల్లయ్య, చేవూరి సైమాన్, ఎస్కే షరీఫ్, అక్కిలిగుంట జార్జి, సుదర్శి నారాయణ, వీఆర్ఏ నాయకులు, రాములు, సింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతస్థాయి సమావేశానికి భారీగా తరలిన మద్దిపాడు మండల నాయకులు



**మద్దిపాడు మండలం పెన్ పవర్ జూలై 9**


మద్దిపాడు మండలం నుండి ఒంగోలు విష్ణు ప్రియ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సంతనూతలపాడు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి మండలంలోని భారీగా తరలి వచ్చినట్టుగా మండలం ఎంపీపీ వాకా కోటిరెడ్డి అరుణ సంతనూతలపాడు నియోజకవర్గం ఇన్చార్జి మాజీ మంత్రి మెరుగు నాగార్జున మరియు జిల్లా అధ్యక్షులు దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు భక్తులు బ్రహ్మానందరెడ్డి ఒంగోలు ఇన్చార్జి చుండూరు రవి కు పూలమాల వేసి సత్కరించారు ఈ కార్యక్రమంలో మండలంలోని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారని తెలియజేశారు.

# పాఠశాలల సమీప దుకాణాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు.

**ఎస్.ఐ వి.వెంకట్రావు**

**గుడ్లూరు, పెన్ పవర్, జులై 09:**

పాఠశాలల సమీప దుకాణాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలు చేస్తే కఠిన చర్యలతో పాటు, కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్థానిక ఎస్సై వి.వెంకట్రావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా పలు దుకాణాలను తనికీ చేసి పలువురు దుకానదారులై కేసులు నమోదు చేసి, జరిమానాలు విధించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఈగల్ ఐజి, నెల్లూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన గుడ్లూరులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఎంపీ యుపీ స్కూల్ దగ్గరలో గల బడ్డీ బంకులలో పొగాకు ఉత్పత్తులు ఏమైనా ఉన్నాయేమోనని తనిఖీ చేయడం జగినదన్నారు. విక్రయాలు జరుపుతున్న కొందరిపై కోట్పా యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి, ఫైన్లు విధించడమైనదని ఎస్సై వెంకట్రావు తెలియజేశారు.




# మెగా పేరెంట్స్ సమావేశాలను జయప్రదం చేయండి

**విద్యాసంస్థల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి సూచనలు సలహాలు ఇవ్వండి.**

**దొనకొండ జూలై 9 పెన్ పవర్**

తమ విద్యా సంస్థలలో ఈనెల 10వ తేదీ గురువారం నిర్వహించనున్న మెగా పేరెంట్స్ సమావేశాలలో పాల్గొని సమావేశాలను జయప్రదం చేయాలని దొనకొండ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆదిమూలపు ప్రభుదాసు విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10వ తేదీన అన్ని విద్యాసంస్థలలో మెగా పేరెంట్స్ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు ఈనెల 10వ తేదీన దొనకొండ మండలంలోని కళాశాలలలో, పాఠశాలల్లో మెగా పేరెంట్స్ సమావేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9 గంటల నుంచి మెగా పేరెంట్స్ సమావేశాల కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని ,ఆ సమావేశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ఆయా గ్రామాల లోని పెద్దలు ప్రజాప్రతినిధులను విద్యావేత్తలను ఆహ్వానించనున్నట్లుగా వారు తెలిపారు ,ఆ సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నామని వారు పేర్కొన్నారు కావున విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై విద్యాభివృద్ధికి విద్యాసంస్థల అభివృద్ధికి తమ అమూల్యమైన సలహాలు ఇచ్చి మెగా పేరెంట్స్ సమావేశాలను విజయవంతం చేయాలని మరియు మండల



విద్యాశాఖ అధికారి అయిన ఎన్ సాంబశివరావు మండల విద్యాశాఖ అధికారి 2 షేక్ అమీర్ మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాల పోలేపల్లి ఎస్సీ కు రావలసిందిగా ప్రధానోపాధ్యాయుడు ఆదిమూలపు ప్రభుదాస్ కోరడమైనది ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రమేష్ పాల్గొన్నారు.

# మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**:తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ**



**కందుకూరు పెన్ పవర్, జూలై 9**

కోవూరు నియోజకవర్గ శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ, ఆమెపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అని కందుకూరు నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, కందుకూరు పట్టణ తెలుగు మహిళ లు అన్నారు. ప్రజా ప్రతినిధులపై, ముఖ్యంగా మహిళా ప్రజా ప్రతినిధులపై ఈ విధమైన వ్యక్తిగత దూషణలు, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం అత్యంత హేయమైన చర్య ఇది రాజకీయ విలువలకు పూర్తి విరుద్ధం అని అన్నారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ, చర్చలు ప్రజా సమస్యలు, అభివృద్ధిపైనే జరగాలి తప్ప, వ్యక్తుల వ్యక్తిగత జీవితాలపై నీచమైన వ్యాఖ్యలు చేయడం సమాజానికి ఏ మాత్రం శ్రేయస్కరం కాదు అని అన్నారు. ఈ వ్యాఖ్యలు కేవలం వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని మాత్రమే కాకుండా, సమస్త మహిళా లోకాన్ని అవమానపరిచే విధంగా ఉన్నాయి అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి అనుచిత వ్యాఖ్యలకు చోటు లేదు. బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్నవారు మరింత సంయమనం పాటించాలని, ప్రజా జీవితంలో గౌరవ మర్యాదలను కాపాడాలని మేము డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నాము అని అన్నారు.

# కరేడు రైతులతో ముఖాముఖి



**కందుకూరు పెన్ పవర్, జూలై 9**


కరేడు భూముల సేకరణను వ్యతిరేకిస్తున్న రైతులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంటు పరిశీలకులు జంకె వెంకటరెడ్డి, కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ శాసనసభ్యులు మధుసూదన్ యాదవ్ లతో ముఖాముఖిగా కలిసి కరేడు పరిసర ప్రాంత భూములను ఎట్టి పరిస్థితుల్లో ఏ ప్రాజెక్టుకు భూములు ఇచ్చేది లేదని జరుగుతున్న రైతు ఉద్యమానికి వైయస్సార్ పార్టీ పూర్తి మద్దతు ఇచ్చి సంఘీభావం తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. బుర్ర మధుసూదన్ యాదవ్ రైతులతో మాట్లాడుతూ మూడు పంటలు పండే భూములను అభివృద్ధి పేరుతో ప్రాజెక్టులకు కేటాయించడం సరైనది కాదని ఇప్పటికే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలియజేసింది అని రైతులతో కలిసి మద్దతు తెలిపారు. గ్రామసభ లో కరేడు పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చి రైతుల అభిప్రాయానికి భిన్నంగా భూములు సేకరించరాదని తెలియజేశాము, మనపార్టీ శాసనమండలి సభ్యులు తూమాటి మాధవరావు మద్దతు తెలియజేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ తరపున మాజీ మంత్రి మేరుగ నాగార్జున సంపూర్ణ మద్దతు తెలియజేశారు. త్వరలోనే రైతు బృందాన్ని ప్రతిపక్ష నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో కలిసి ఉద్యమానికి మద్దతు సేకరిస్తామని తెలిపారు. పరిశీలకులు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులు వెంట రైతు బాంధవుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నిలబడతారని అన్ని విధాలుగా రైతులకు రైతు ఉద్యమానికి మత్స్యకారులకు మద్దతుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలబడి తోడుగా ఉంటుందని తెలియజేశారు.

# నేడు కరేడుకు సిపిఐ రామకృష్ణ రాక

**:కరేడు రైతులతో రామకృష్ణ ముఖాముఖిని జయప్రదం చేయండి :బి సురేష్ బాబు**

**కందుకూరు పెన్ పవర్, జూలై 9:**

తమ భూముల కోసం కరేడు రైతులు చేస్తున్న ఉద్యమ పోరాటానికి కలిసి నడిచేందుకు రైతుల పూర్తిస్థాయి సమస్యలను తెలుసుకునేందుకు సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ నేడు కరేడు గ్రామానికి రావడం జరుగుతుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు తెలిపారు. బుధవారం కరేడు పంచాయతీలోని అన్ని గ్రామాలలో ఆయన పర్యటించి కరేడు గ్రామ రైతుల సమస్య పరిష్కారానికి సిపిఐ రామకృష్ణ నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి హాజరు కావాలని ప్రజలకు వివరించారు. ఇండో సోలార్ వద్దు.. మా గ్రామాలే మాకు ముద్దు అన్న నినాదంతో ముందుకు సాగుతున్న రైతుల పక్షాన సిపిఐ నిలబడుతుందని ఆయన అన్నారు. కరేడు గ్రామంలో అధికారులు నిర్వహించిన గ్రామసభను ముక్తకంఠంతో తిప్పి కొట్టిన రైతుల ఉద్యమమే చరిత్రలో మరో మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన అన్నారు. కరేడు గ్రామంలో సాయంత్రం నాలుగు గంటలకు సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రైతులతో జరిపే ముఖాముఖి కార్యక్రమానికి సిపిఐ శ్రేణులు కార్యకర్తలు సానుభూతిపరులతో పాటు కరేడు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమస్యలు పరిష్కరించుకునే విధంగా ఉద్యమ కార్యాచరణ రూపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బూసి సురేష్ బాబు వెంట సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వర్గ సభ్యులు యర్రంశెట్టి ఆనందమోహన్ ఉన్నారు.



# బాబు పాలన ప్రజారంజక పాలన

## రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు -ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు అమలు

## కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**కందుకూరు పెన్ పవర్, జూలై 9**

రాజకీయాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు ఇస్తున్నామని బాబు పాలన ప్రచారంజక పాలన అని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.కందుకూరు పట్టణంలోని టెక్కలి పాలెం వెంకటనారాయణ బజార్ ప్రాంతాల్లో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి మీకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రానికి ఏం చేశారు , భవిష్యత్తులో ఏమేమి చేస్తారో కూడా ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏడాది కాలంలో ప్రభుత్వం ఎన్నో మంచి పనులు చేసిందన్నారు గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందన్నారు.సంక్షేమంలో సైతం దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా పెన్షన్ ఇస్తున్నామని సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకం కింద విద్యార్థులకు ఇప్పటికే నగదు జమ చేశామన్నారు దీపం టు పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. నిరుద్యోగుల కొరకు 16,347 ఉపాధ్యాయ పోస్టులను డిఎస్సీ ద్వారా భర్తీ చేస్తున్నామని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామని ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు పెట్టుబడికి నగదు జమ చేస్తామన్నారు. గతంలో వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా మూసేసిన అన్నా క్యాంటీన్ పున ప్రారంభించి ఐదు రూపాయలకే పేదవాడి ఆకలి తీరుస్తున్నామని తెలిపారు.

ప్రజా సమస్యలపై గతంలో వైసిపి ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లిన పాపాన పోలేదన్నారు, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలు ప్రతి ఇల్లు తిరుగుతున్నారని తెలిపారు. ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా ప్రజలతో ఎలా మలుచుకోవాలో ఇప్పటికీ జగన్ కు తెలియదని జగన్ ఐదేళ్లలో చేసింది దాచుకోవడం దోచుకోవడం తప్ప ప్రజలకు సరైన సంక్షేమ పథకాలు అందించలేదని విమర్శించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇచ్చిన హామీలను ఒక్కొటిగా నెరవేరుస్తుందని తెలిపారు. ముందుగా కార్యక్రమానికి విచ్చేసిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి వార్డు నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, ముచ్చు శ్రీనివాసరావు, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, రవిచంద్ర, కల్లూరి శైలజ, మహర్షి శీను, వార్డు అధ్యక్షుడు నజీర్ భాష వార్డు నాయకులు షేక్ నజీర్, మూస, జియావుద్దీన్, షేక్ బాజీ, షేక్ కరిముల్లా, షేక్ మున్నా ,మురారిశెట్టి వెంకటసుబ్బారావు, తాత లక్ష్మీనారాయణ, కోట వెంకట నరసింహం, మురారిశెట్టి సుధీర్, ఇస్కాల మధు, దేసు రామ్మూర్తి, పాదర్తి నారాయణ, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, బీజేపురి శ్రీను, షేక్ రూబీ, అహ్మద్ బాషా, గౌస్ బాషా, షేక్ ఫిరోజ్, షేక్ ఖాదర్ భాష, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కనీసం వేతనం ఎక్కడ మోడి..?

## కార్మికుల జోలికి వచ్చావు.. నిన్ను గద్దె దింపటం ఖాయం

## నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలి





**కందుకూరు పెన్ పవర్, జూలై 9:**

కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనం 26వేల రూపాయలు తక్షణమే అమలు చేయాలని, పని ప్రదేశాల్లో కార్మికులకు రక్షణ కల్పించాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని జూలై 9న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కందుకూరు పట్టణంలో ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేపట్టారు. ముందుగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం గత 11 ఏళ్లల్లో కార్మిక చట్టాలను నీరుగార్చిందని, సులభతర వాణిజ్యం నెపంతో కార్మికులకు వ్యతిరేకంగా ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మికులు బ్రిటిష్ కాలం నాటి చట్టాలను సైతం మార్పులకు చర్యలు ఆచరిస్తున్నారని విమర్శించారు. కార్మికుల సమ్మె హక్కును హరిస్తు 10 గంటలు పనికి పెంచారని అగ్రహం వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ, సిఐటియు నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి, సెక్యూరిటీ, స్కీం కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోడీకి మద్దతు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉంటే వారు వారి అధికారం నిలబెట్టుకోవాలన్న కోరికతో కార్మిక చట్టాలను, ప్రజా వ్యతిరేక విధానాలను మన రాష్ట్రంలో అమలు చేయటానికి మద్దతు తెలుపుతున్నారని వారు దుయ్యపట్టారు.ఎన్నికల హామీల్లో మాకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే మళ్లీ ఉద్యమ బాట పట్టి మా న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు ఎంత కాలమైనా పోరాటం చేస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కే మురళి వై ఆనందమోహన్, ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రమణమ్మ, సిఐటియు జిల్లా నాయకులు గౌస్, సిఐటియు పట్టణ అధ్యక్షులు డిరామ్మూర్తి, ఏఐటీయూసీ నాయకులు నత్తా రామారావు, బొల్లోజుల బాల బ్రహ్మాచారి చేవూరి దుర్గాప్రసాద్, కత్తి విజయ్, పులి నాగేశ్వరరావు, రిటైర్డ్ వార్డెన్ సామాజికవేత్త బి వెంకటేశ్వర్లు, మెండా మహీంద్ర, జె రవి, కంకణాల బ్రహ్మయ్య, రమేష్, సిఐటియు నాయకులు టి వెంకట్రావు, బి.యం. రాయుడు, ఐద్వా జిల్లా నాయకులు ఎస్కే మున్వర్ సుల్తానా, ఐద్వా కందుకూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మల్లికా తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైలు తనిఖీ





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జులై 9**

ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు మార్కాపురం లోని సబ్ జైలును అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ యం. బాలాజీ తనిఖీ చేశారు .ఈ సందర్భంగా న్యాయమూర్తి విచారణ ఖైదీలను, కేసులలో శిక్షను అనుభవిస్తున్న ఖైదీలను, వారి కేసుల వివరములను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. తరువాత జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ దేవుడు ఇచ్చిన మానవ జన్మ ను మంచిని,చెడును గ్రహించే విచక్షణ జ్ఞానం మనుషులు కలిగి ఉండాలన్నారు. కుటుంబ సభ్యుల మధ్య సత్సంబంధాలు ఉండాలని, అవి కొరవడిన రోజు మానవ సంబంధాలు, కుటుంబ సంబంధాలు విచ్ఛిన్నమైనప్పుడు సమాజంలో శాంతి ఉండదన్నారు. మనుషులు ఆవేశంతో విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయి, నిగ్రహం నశించి నేరాలకు పాల్పడుతున్నారని, తద్వారా కుటుంబ సభ్యులను కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరు చట్టాలను అతిక్రమించకూడదన్నారు. మత్తు పదార్థాలను వాడిన యువత ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేసుకోవడమే కాక కుటుంబ సభ్యులకు దూరమవుతున్నారని తెలిపారు.ఇంద్రియ నిగ్రహం లేక నేరాలకు పాల్పడుతున్నారని చేసిన తప్పులకు పశ్చాతాపం చెంది, చెడు అలవాట్లను వీడి పటిష్టమైన కుటుంబ వ్యవస్థను ఏర్పరచు కోవాలన్నారు. బెయిలు ,అరెస్టు ఉచిత న్యాయ సహాయం గురించి అవగాహన కల్పించారు. విచారణ ఖైదీలకు అందుతున్న సదుపాయాల ను, వారికి అందుతున్న ఆహారము పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నందు సబ్ జైల్ సూపరెండేంట్ ,కోర్ట్ సిబ్బంది ,జైలు సిబ్బంది. పాల్గొన్నారు.

# తల్లికి వందనం ద్వారా రూ.4.18 కోట్ల లబ్ది

**మండల విద్యాశాఖాధికారి కొండారెడ్డి**

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 9**

తల్లికి వందనం పథకం ద్వారా మండలంలోని 3216 మంది లబ్ధిదారులకు రూ.4.18 కోట్ల మేర లబ్ధి చేకూరినట్లు మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి అన్నారు బుధవారం స్థానిక మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు వడ్డే పాలెం పాఠశాలలను పరిశీలించి, మెగా తల్లిదండ్రుల సమావేశ ఏర్పాట్లను సమీక్షించారు ప్రభుత్వ నేరుగా డిబిటి విధానం ద్వారా తల్లుల ఖాతాలకు నిధులు జమ చేశారని, ఇంకా ఎవరికైనా జమ కాకున్నా కొత్తగా 1వ తరగతిలో చేరిన వారికి కూడా గురువారం జమ చేస్తున్నారని తెలిపారు మెగా పిటిఎం నాడు మండలంలో 2411 మొక్కలను విద్యార్థులతో నాటిస్తున్నామని వారిని గ్రీన్ అంబాజిడర్లుగా గుర్తించి గ్రీన్ పాస్పోర్టులు అందిస్తామని అన్నారు మండలంలోని అన్ని పాఠశాలల్లో మెగా పీటీఎం నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసామని, సమావేశాన్ని హాజరయ్యే తల్లిదండ్రులు, అతిథులకు పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు ఎంఈఓ వెంట క్లస్టర్ ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసా బేగం, సి ఆర్ పి సతీష్ కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.



# అంగన్వాడీ, ఆశావర్కర్ల కు పని భారం తగ్గించాలి






**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 9**

అంగన్వాడీ వర్కర్స్, ఆశావర్కర్లకు పని భారం తగ్గించాలని సిఐటియు జిల్లా నాయకులు కుమార్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా బుధవారం స్థానిక వలేటివారిపాలెం లో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీసవేతనాలు ఇవ్వాలని, అధిక ధరలు తగ్గించాలని, పని గంటలను తగ్గించాలని, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలకు పని భారం తగ్గించాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. సందర్భంగా స్థానిక తహసిల్దార్ ఆఫీస్ వద్ద నుండి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జల్లా నాయకులు కుమార్ మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యజమానులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించడం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో భాగమే పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచాయని, దీనికి మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందని పేర్కొన్నారు. చాలీచాలని వేతనాలతో అంగన్వాడీ లు, ఆశా వర్కర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వీరిని ప్రభుత్వం వెబ్సైట్లో ప్రభుత్వం ఉద్యోగులుగా చెప్పటం దారుణమైన పేర్కొన్నారు. ఫలితంగానే వీరికి సంక్షేమ పథకాలు ఒక్కటి కూడా వర్తించడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ వెబ్సైట్లో వీరిని ప్రభుత్వ ఉద్యోగులు అనే దానిని తొలగించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉన్న హక్కులన్నీ యదా విధంగా అమలు చేయాలని కోరారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధరలు పెరిగినప్పుడు వేతనాలను సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దువ్వూరి జాన్ , మండల అంగన్వాడీ యూనియన్ నాయకురాలు ఏం జయలక్ష్మి,సిఐటియు మండల నాయకురాలు పి. భారతి, అంగన్వాడి యూనియన్ మండల నాయకురాలు కే రాధ, ఎస్ అరుణ, కే చెంచులక్ష్మి, ఎస్ సంపూర్ణ, వరలక్ష్మి ఆశా వర్కర్ల యూనియన్ మండల నాయకులు ఎస్.కె నూర్జహాన్, జి ఆదిలక్ష్మి, ఎన్ కోటేశ్వరి, ఎల్ లక్ష్మీరాజ్యం, పద్మ, జి చంద్రకుమారి, మధ్యాహ్న భోజన కార్మికురాలు సుశీల, వీఆర్ఏల సంఘం మండల నాయకులు బ్రహ్మయ్య,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సతీష్, ఆదెమ్మ, తదితులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఏది గుడ్ టచ్.. ఏది బ్యాక్ టచ్

## విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసులు









**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జులై 9**

విద్యార్థులకు ఏది గుడ్ టచ్ ఏది బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాల వలన జరిగే అనార్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై మార్కాపురం పోలీసులు అవగాహన కల్పించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం మార్కాపురంలోని సాధన జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం లో మార్కాపురం ఎస్ డి పి ఓ, సిఐ ,ఎస్ఐ, పాల్గొని అవగాహన కల్పించారు. లైంగిక వేధింపులు, మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగే అనార్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై మరియు డయల్ 100/112 సేవల గురించి వివరించారు. స్వీయ రక్షణ, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో జరిగే మోసలపట్ల మరియు చట్టాలపై, ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు/మహిళలు/యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా తెలిపారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లలో సోషల్ మీడియా వినియోగిస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరణ ఇచ్చారు. ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు నుండి అని ఫోన్లు, వాట్సప్‌ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, మీ కేవైసీ పెండింగ్ అని జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్, సిబిఐ, వివిధ ఉన్నత శాఖల అధికారులంటూ ఫోన్ చేసి డబ్బులు వసూలు చేయడం వంటి ఇతర సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపాలి. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, విద్య ,భవిష్యత్తు గురించి వివరించారు. వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేయాలి

### -సిఐటియు,సిపిఐ



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జులై 9**

మార్కాపురం పట్టణంలో బుధవారం సిఐటియు, సిపిఐ, ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికుల సమస్యల కోసం కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మున్సిపల్, డిజైన్ ప్లేట్స్, ఆటో యూనియన్, అంగన్వాడి, ఆశా వర్కర్స్, భవన కార్మికులు, వివిధ రంగాలకు చెందిన కార్మికులందరూ స్థానిక సిపిఐ కార్యాలయం నుండి పట్టణంలో ప్రధాన సెంటర్లో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని,దేశవ్యాప్తంగా ఉన్న కార్మికులందరికీ కనీస వేతనం 28 వేల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,స్కీమ్ వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. కార్మికులందరికీ కనీస పెన్షన్ 10,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.సిఐటియు, సిపిఐ, నాయకులు, సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబోతుల శ్రీనివాసరావుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా





**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి జులై 9**

మార్కాపురం పట్టణంలోని సిమ్స్ హాస్పిటల్ లో అర్ధవీడు మండలం బొల్లుపల్లె గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ నల్లబోతుల శ్రీనివాసరావు ఇటీవల బైక్ ఆక్సిడెంట్ జరిగింది. గాయపడిన ఆయన హాస్పటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబు శ్రీనివాసులు ని పరామర్శించారు.

## సుందరయ్య కాలనీ ప్రభుత్వ పాఠశాలకు వసతులు కల్పించండి -సయ్యద్ జావిద్ అన్వర్

**మార్కాపురం ఆర్.సి ఇంచార్జి పెన్ పవర్ జులై 9**

ప్రభుత్వ పాఠశాల అయితే మంజూరు చేశారు కానీ కనీస వసతులు లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారని కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు సయ్యద్ జావిద్ అన్వర్ పేర్కొన్నారు.మార్కాపురం పరిధిలోని పుచ్చలపల్లి సుందరయ్య కాలనీ ఏర్పడి 20 ఏళ్లు అయినప్పటికీ అద్యరేకుల షెడ్డులో ప్రభుత్వ పాఠశాలను కొనసాగిస్తున్నారని అన్నారు.సుమారు 70 మంది ఉండే విద్యార్థులకు మరుగుదొడ్లు లేవు కూర్చోవడానికి సరైన గదులు లేవని తెలిపారు.వర్షం పడితే నిల్చడానికి స్థలం కూడా లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు.



# సార్వత్రిక సమ్మె విజయవంతం





**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 9**

దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పుల్లలచెరువు మండలంలో విజయవంతం. దేశవ్యాప్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన సార్వత్రిక సమ్మె సందర్భంగా బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్మికులు ఆశా కార్మికులు మధ్యాహ్నం భోజన కార్మికులు పంచాయతీ కార్మికులు స్వచ్ఛభారత్ కార్మికులు 104 108 వాహనాలలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు కమ్యూనిటీ హెల్త్ ఆఫ్ సెంటర్ సిహెచ్సిలో పనిచేసే శానిటేషన్ కాంట్రాక్ట్ కార్మికులు ఏఎన్ఎం ల్యాబ్ టెక్నీషియన్ ఫార్మసిస్ట్ కాంట్రాక్ట్ కార్మికుల లు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ప్రదర్శన తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్ లో మానవహారం నిర్మించడం జరిగింది. అనంతరం సిఐటియు నాయకులు బొజ్జ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, కాంట్రాక్ట్ కార్మికులు గౌరవేతనం కార్మికులను వెట్టిచాకిరి చేయించుకుంటూ అతి తక్కువ వేతనాలతో శ్రమదోపిడికి పాల్పడుతుందని అన్నారు.అన్ని రంగాల గౌరవేతనం కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు,కార్మికులకు అనేక రకాలుగా ఉపయోగకరంగా ఉన్న కార్మిక చట్టాలను మార్పులు చేసి లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని కార్మిక చట్టాల్లో మార్పు వల్ల కార్మికులకు తీవ్రమైనటువంటి పనిగంటలకు పెరగడం శ్రమ దోపిడీ పెరగడం కనీస వేతనాల అమలు కాకపోవడం జరుగుతుందని అన్నారు.వెంటనే లేబర్ కార్డులను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఆశ అంగన్వాడి రంగంలో యాప్ ల భారం పెరిగిందని ఎఫ్ఆర్ఎస్ వల్ల నెట్ సక్రమంగా అందుబాటులో ఉండకపోవడం వల్ల హాజరు సైతం నమోదు కావడం లేదని బాలింతలు గర్భిణీలు అంగన్వాడీ సెంట్రల్ కు హాజరయ్యె పిల్లలకు ఎఫ్ ఆర్ ఎస్ నిర్వహించడం నమోదు చేయడం చాలా కష్టతరంగా మారిందని ఫీడింగ్ సైతం ఇవ్వలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు వెంటనే ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలని మాన్యువల్ గా హాజరు నమోదు తీసుకోవాలని డిమాండ్ చేశారు... ఆశా కార్మికులకు తమ విధులలో లేనటువంటి ఎన్సీడీసీ సర్వేను బలవంతంగా హెల్త్ ఆఫీసర్లు పనిచేయించడం జరుగుతుందని అన్నారు. ఆశ అంగన్వాడి కార్మికులకు టీఏడీఏలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## 10న కొమరోలు మండల కార్యాలయంలో బిఎల్ ఓ లకు శిక్షణ తరగతులు

### స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అధ్యక్షతన శిక్షణా తరగతులు



**కొమరోలు పెన్ పవర్ జూలై 9**

కొమరోలు లోని మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 10వ తేదీన మండలంలోని బిఎల్ఓ లకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించనున్నామని కొమరోలు తాసిల్దార్ జి భాగ్యలక్ష్మి తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తో పాటు పలువురు రెవెన్యూ ఉద్యోగులు ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా తరగతులలో పాల్గొన్నారని శిక్షణ పొందారని ఆమె తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలు, ఎన్నికల సమయంలో పాటించవలసిన అంశాలపై రిసోర్స్ పర్సన్స్ బిఎల్ఓ లకు శిక్షణ ఇస్తారని ఆమె తెలిపారు. కావున మండలంలోని బిఎల్ఓ లందరూ శిక్షణా తరగతులకు తప్పనిసరిగా హాజరుకావాలని తాసిల్దార్ కోరారు.

## గుడ్లూరు, అమ్మవారిపాలెంలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం





**గుడ్లూరు, పెన్ పవర్, జులై 09:**

మండలం పరిధిలోని అమ్మవారిపాలెం మరియు మండల కేంద్రంలో ఉన్న గుడ్లూరు-1 రైతు భరోసా కేంద్రాలలో మండల వ్యవసాయ అధికారి బీ.రవి కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ మరియు అనుబంధ రంగాలు పొలం పిలుస్తోంది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ పథకం గురించి వివరిస్తూ, పొలం కలిగి రెవెన్యూ రికార్డ్ లలో వివరములు సరిగా ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పథకానికి అర్హులు అని ఎం.ఏ.ఓ తెలిపారు. ఆధార్, భూవివరాలకు లింక్ చేసుకొనివారు ఎవరైనా ఉన్నట్లయితే త్వరితగతిన స్థానిక వీ.ఆర్.ఓ లను సంప్రదించి చేయించుకోవాలని సూచించారు. ఈ పథకానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ఈ నెల 13వ తేదీ లోపు మీ రైతుసేవాకేంద్రం నందలి గ్రామ వ్యవసాయ లేదా ఉద్యాన సహాయకులు సంప్రదించి మీ సమస్యను తెలియపరచి గ్రీవెన్స్ మాడ్యుల్లో అప్లోడ్ చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు సౌభాగ్యవతి, ఏ.ఎం.సీ నుండి రెప్రజెంటేటివ్ అనీల్ మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా కృష్ణమోహన్ రెడ్డి





**కనిగిరి ఆర్సీఇంచార్జ్ పెన్ పవర్ జులై 9**

కనిగిరి మునిసిపల్ కమీషనర్ గా పిల్లి కృష్ణమోహన్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఈయన అమరావతిలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా పనిచేస్తూ బదిలీపై కనిగిరికి వచ్చారు. అనంతరం మునిసిపల్ మేనేజర్ ప్రసాద్, తదితర సిబ్బంది, పట్టణ ప్రముఖులు నూతన కమీషనర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కమీషనర్ కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పిల్లి కృష్ణమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాసనసభ్యులు ఉగ్ర మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు.

# పీఎంశ్రీ ద్వారా 855 ప్రభుత్వ పాఠశాలలు సంపూర్ణ అభివృద్ధి - సీమాట్ డైరెక్టర్ మస్తానయ్య



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 9**

పీఎంశ్రీ పథకంలో భాగంగా రాష్ట్రంలోని 855 పాఠశాలలను సంపూర్ణ అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర సీమాట్ డైరెక్టర్ వివిన్ మస్తానయ్య అన్నారు. బుధవారం కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు పీఎంశ్రీ మొదటి దశలో 662 పాఠశాలలు, రెండవ దశలో 193 పాఠశాలలను కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు పిఎం శ్రీ ద్వారా గుణాత్మక బోధన అందుతుందన్నారు. స్మార్ట్ తరగతి గదులు, గ్రంథాలయ నిర్మాణం, సైన్స్ లాబరేటరీలు, నిర్మాణ సామాగ్రి సరఫరా ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన, భౌతిక వనరుల కల్పనకు ప్రాధాన్యతిస్తున్నామన్నారు. నూతన విద్యా విధానంలో భాగంగా పాఠశాలల సమగ్ర అభివృద్ధి కోసం పీఎంశ్రీ పథకాన్ని అమల్లోకి తీసుకురావడం జరిగిందన్నారు. కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మెగా పిటిఎం ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను పరిశీలించారు. కార్యక్రమంలో కనిగిరి, సిఎస్ పురం, పిసి పల్లి మండల విద్యాశాఖధికారులు నారాయణరెడ్డి, రాజాల కొండారెడ్డి, సంజీవి తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి - చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

**కనిగిరి ఆర్సీఇంచార్జ్ పెన్ పవర్ జులై 9**

బడి ఈడు పిల్లలు అందరూ బడిలో ఉండాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. బంగారు బాల్యం కార్యక్రమలో భాగంగా బుధవారం బంగారు బాల్యం కమిటి, సమగ్ర శిక్ష, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ముక్కు కాశిరెడ్డి నగర్ నందు బడి ఈడు పిల్లాలందరు బడిలో ఉండాలని "బడి పిలుస్తోంది" అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ బంగారు బాల్యం కార్యక్రమం బాలల భవిష్యత్తుకు పునాది వేస్తుందని చదువుకోవడం పిల్లల హక్కు అని, చదువుకోవడం పిల్లల భవిష్యత్తుకు చాలా ముఖ్యంమని అన్నారు. పాఠశాల విద్య పిల్లలకు జ్ఞానం, నైపుణ్యాలు మరియు విలువలను నేర్పిస్తుందని అన్నారు. వారిని మంచి పౌరులుగా, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా మారుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ, వార్డు ఎడ్యుకేషనల్ సెక్రటరీ మనోహర్, బంగారు బాల్యం కమిటీ సభ్యులు గుడ్



హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, పాఠశాల ఉపాధ్యాయులు ఓ.శ్రీనివాస్, ఖాసీం సాహెబ్, ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించిన దద్దాల





**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 9**

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కల్లబొల్లి మాటలు చెబుతూ సుపరిపాలన పేరుతో గ్రామాలలో తిరుగుతున్న కూటమి నేతలను నిలదీయాలని వైసిపి కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో బుధవారం వైసిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. మోసం, వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు అని అన్నారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ ( రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో ) కు సంబంధించి క్యూ ఆర్ కోడ్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి, జడ్పిటిసి మేకల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, వైయస్సార్ టి యు సి జిల్లా అధ్యక్షుడు మితికేల గురవయ్య, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, దుగ్గిరెడ్డి జయ రెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, మన్నెపల్లి పెద్దన్న, అంబాల శేఖర్ రాధాకృష్ణారెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, బసివి శేఖర్, వేల్పుల నారాయణ, అటేలయ్య, మొరం మొరార్జీ, చీపి అంజి, మిరియం వెంకటేశ్వర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె






**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 9**

పల్నాడు జిల్లా నరసరావుపేటలో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారము నాడు సార్వత్రిక సమ్మె లో భాగంగా భారీ ర్యాలీ గాంధీ పార్క్ వరకు నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే విరమించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా లేబర్ కోడ్యూస్ రద్దు చేయాలని, దేశ సంపదను కార్పొరేట్ దిగ్గజాలకు తాకట్టు పెట్టే విధానాన్ని నిలిపివేయాలని, వినాశకరమైన ప్రైవేటీకరణ విధానాలను విరమించాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో పలువురు కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ, లేబర్ కోడ్యూస్ రద్దు చేయాలని, 10 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని, ప్రైవేటీకరణ విధానాలను నిలిపివేయాలి, నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలను క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం నిరంతర పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సత్యనారాయణ రాజు, రోడ్డ అంజిరెడ్డి, ఎస్.కె. చిన్న జాను, సైదా, బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, శాంసంగ్ మస్తాన్, వందనం, సూర్యనారాయణ రెడ్డి, రాంబాబు, దీనమ్మ, అరుణ్‌బాబు, యాకోబు, చంద్రపాల్ రాజు, శ్రీనివాస్ రెడ్డి, చిట్యాల పిచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఏఐటీయూసీ మరియు కార్మిక సంఘాల తరఫున, సమ్మెలో పాల్గొన్న ప్రతి కార్మికునికి అభినందనలు తెలియజేస్తున్నాం.

# కారంపూడిలో విజయవంతమైన సార్వత్రిక సమ్మె

**పెన్ పవర్ కారంపూడి జూలై 9**

ఈరోజు కారంపూడి లో దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను విజయవంతం జరిగింది. కారంపూడి పురవీధులలో ర్యాలీ నిర్వహించి అనంతరం నాగులేరుబ్రిడ్జిపై రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఏఐటీయూసీ, సిపిఐ ఎంఎల్, ఏ ఐ ఎఫ్ టు యు, సిఐటియు, ఆశ వర్కర్లు, వీఏవోలు ఈ సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మె గురించి కారంపూడి సిపిఐ మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారం లోకి వచ్చి 11 సంవత్సరాలు అయినా గాని కార్మికులకు కర్షకులకు చేసినదేమీ లేదని ఆయన అన్నారు కార్మిక సంఘాలు ఎంతో కష్టపడి 44 చట్టాలు అమల్లోకి తీసుకొస్తే ఇప్పుడున్న మోడీ ప్రభుత్వం చట్టాలను రద్దుచేసి నాలుగు కోడలుగా విభజించి కార్మికులు అన్యాయం చేసిందని అన్నారు అలాగే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయడానికి పూనుకున్నది అన్నారు ఇంకా పబ్లిక్ సెక్టార్లన్నీ కూడా అమ్మకానికి పెట్టి అదాని అంబానీలను పెంచి పోషిస్తుందని ఆయన అన్నారు నరేంద్ర మోడీ గారు ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడకపోతే పెద్ద ఎత్తున ముందు ముందు అన్ని ప్రజా సంఘాల తోటి ఆందోళన కార్యక్రమం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు తక్షణమే 4 కోడులను రద్దుచేసి ప్రభుత్వ ఉద్యోగులకు నెలకు 26 వేల జీతం ప్రకటించాలని అలాగే ఆశ వర్కర్లకు పని భారం తగ్గించాలని డిమాండ్లతోటి ఈ కార్యక్రం చేయడం జరిగింది. సిపిఐ ఎంఎల్




నాయకురాలు జక్కంపూడి పద్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయదారిని నట్టేట ముంచిందన్నారు వారికి గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యల పాదపడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కార్మిక చట్టాలు అమలు జరపాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సూర్య హనుమంతరావు రైతు నాయకులు గాలం శ్రీనివాసరావు ఐఐటీసీ నాయకులు నూనె వెంకటేశ్వర్లు ఎఫ్ టు యు నాయకులు రామ్మూర్తి నరసమ్మ, విఏఓ నాయకులు మరియు ఆశా వర్కర్లు నాయకురాలు అనురాధ విజయలక్ష్మి ఏసమ్మ పద్మ మొదటి వారు పాల్గొన్నారు.

# సంక్షేమం పథకాల అమలులో కూటమి ప్రభుత్వ ముందడుగు





**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 9**

సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని మాలకొండ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి అన్నారు.శ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం చుండి గ్రామంలో బూత్ నెంబర్ 11 సంవత్సరం పాలన యొక్క పనితీరు గురించి వివరిస్తూ ప్రజాభిప్రాయం సేకరించి నమోదు చేశారు. ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి వారి యోగక్షేమాలు కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఏడాదికాలంగా కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు . ప్రజల అవసరాలను గుర్తించి పథకాలు అమలు చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చొప్పర రాఘవులు, చెరువుపల్లి సాంబయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి ప్రభుత్వంలోని సంక్షేమ పథకాలు అమలు -మన్నేపల్లి కార్తీక్



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 9**

ప్రజలకు మేలు కలిగించే సంకల్పంతో ఎన్డిఏ కూటమి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి టిడిపి ప్రభుత్వంతో సాధ్యమని మండల తెలుగు యువత నాయకులు పంచాయతీ వార్డు మెంబర్ మన్నేపల్లి కార్తీక్ అన్నారు బుధవారం స్థానిక మండల కేంద్రంలో టిడిపి కుటుంబ సభ్యులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంను నిర్వహించారు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాల కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం, పెన్షన్ లు పెంపుదల, గ్యాస్ పథకం అమలు కావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు ప్రభుత్వం హామీ ఇచ్చిన పథకాలను అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత ప్రయాణం మరియు ప్రకటించిన హామీలను త్వరలో అమలు చేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో రేనాటి వెంకటేశ్వర్లు, తోట వెంకటేశ్వర్లు, కోనంగి వెంకట కొండయ్య, ఎడవల్లి నారాయణరెడ్డి, ఆలా లక్ష్మయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల బూత్ అధికారుల శిక్షణ కార్యక్రమం

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 19**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 9,10,11 తేదీలలో మూడు బ్యాచ్లుగా బూత్ లెవల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.అందులోభాగంగా బుధవారం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాద్ ఆధ్వర్యంలో మొదటి బ్యాచ్ ఒకటి నుంచి 40 బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. తహసిల్దార్ చిరంజీవి అధ్యక్షతన మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో వారు నిర్వహించవలసిన విధుల పై అవగా హన కలిపి అవగాహన కల్పించారు.






# రూ. 2కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణాలు.ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**పెన్ పవర్, గుంటూరు, జులై 9**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 25, 31వ డివిజన్లలో సుమారు రూ.2కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... గుంటూరు పశ్చిమ నియోజకవర్గము 25 డివిజన్లో సాయి నగర్ క్రాస్ రోడ్డులో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్లు, మహాత్మా గాంధీ నగర్ మెయిన్ రోడ్డు మరియు ఎక్స్టెన్షన్ ప్రాంతంలో రూ. 50 లక్షలతో సీసీ డ్రైన్లు మరియు ఆర్సీసీ కల్వర్టులు, అలాగే ఆదర్శ నగర్ 2వ లైన్ మెయిన్ రోడ్డులో రూ.16 లక్షలతో సీసీ డ్రెయిన్లు మరియు ఆర్సీసీ కల్వర్టుల నిర్మాణం,సుబ్బారెడ్డి నగర్ మెయిన్ రోడ్డులో 2 మరియు 5వ లైన్లో రూ.49 లక్షలతో సీసీ రోడ్లు, 31వ డివిజన్ ఏటి అగ్రహారం 1,2 క్రాస్ రోడ్లలో 35 లక్షలతో సీసీ డ్రెయిన్లు మొత్తం రూ.2కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది. అభివృద్ధి, సంక్షేమంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుంది.ఇప్పటికే ఏటి అగ్రహారం రోడ్డు విస్తరణ పనులు జీరో లైన్ నుండి పనులు ప్రారంభమయ్యాయి. పనులు వేగంగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో గాలం వెంకటేశ్వర్లు, దాసరి జ్యోతి, అడపా మాణిక్యాలరావు,కదిరి సంజయ్, సాయి, బుడే,బీజేపీ బుజ్జి, ప్రసాద్,వేముల చిన్న తదితరులు పాల్గొన్నారు.

# కొరిసిపాడులో మెగా మీటింగ్

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 9**



మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ 2.0 జిల్లా స్థాయి కార్యక్రమం కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ కార్యక్రమం పాఠశాలలోనే జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరవుతారని తెలిపారు. తల్లిదండ్రులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న ఏఐటీయూసీ నాయకులు




**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 9**

దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు బస్టాండ్ వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో కార్మికులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ వేమూరు నియోజకవర్గ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను హక్కులను కాలరాస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పోరాటాలు,ప్రాణ త్యాగాల ద్వారా కార్మికులు సాధించుకున్న చట్టాలలో 29 చట్టాలను రద్దుచేసి కార్పోరేట్ కంపెనీలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేసేందుకు కుట్రపూరితమైన ప్రయత్నాలను సాగిస్తుందని ఈ ప్రయత్నాలను కార్మికులంతా ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో కార్మికుల సంక్షేమం కోసం పథకాలను ప్రవేశపెడతామంటూ వాగ్దానాలు చేసి మోసం చేసిందని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేసి ఆటో కార్మికులకు భరోసా కల్పించాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. లేబర్ కోడులను రద్దు చేసే వరకు తమ పోరాటాలను కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు విష్ణుమొలకల శ్రీనివాసరావు, ఓబులశెట్టి రమేష్, సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కట్టా వెంకటేశ్వరరావు,పి. నరసింహా,ఆనంద రావు,పప్పుల సురేష్, ఆనంద్ తేజ తదితరులు పాల్గొన్నారు.